


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 24 మార్చి 2026 14 పేజీలు


# రైతన్నల కష్టం... దళారులకు లాభం





**సూర్య రాయికల్**

ఆరుగాలం కష్టించి పండించిన పంటను విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో అన్నదాతలు దళారులను ఆశ్రయిస్తున్నారు. దీంతో రైతన్నల కష్టం దళారులకు లాభంగా మారింది. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఇప్పటికి మండలాలలో ఏర్పాటు చేయకపోవడంతో చేతికొచ్చిన పంట కనీస మద్దతు ధర లేక వాటిని దళారులకు విక్రయిస్తున్నారు. దీంతో దళారులు సైతం రైతన్నలకు మొండి చేయి చూపిస్తూ తమ జేబులు నింపుకుంటున్నారు. ఎండనక వాననక కష్టపడి, ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొని మరీ పండించిన పంట మద్దతు ధర రాకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. 8లో

- కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో దళారులను ఆశ్రయిస్తున్న అన్నదాతలు
- లక్షల్లో నష్ట పోతున్న రైతన్నలు.
- మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతుల డిమాండ్.

### కొండగట్టు శ్రీ చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలకు
## సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలి
### - జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

కొండగట్టు శ్రీ చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని విధాలా సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పేర్కొన్నారు.సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ కలిసి వివిధ శాఖల అధికారులతో శ్రీ చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ఏప్రిల్ 1 నుండి 3వ తేదీ వరకు కొండగట్టులో నిర్వహించనున్న ఉత్సవాలకు అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని త్రాగు నీటి సరఫరాకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, భక్తులు ప్రయాణించే మార్గాల వెంట చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు.వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తుల కోసం 7 వాహన పార్కింగ్ సౌకర్యాలు కల్పిస్తూ, నీడ, త్రాగునీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు. రాత్రి వేళల్లో సరిపడ లైటింగ్ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కాలి నడకన వచ్చే దీక్ష భక్తులకు ఉపశమనం కలిగించే (మిగతా 8లో)




## జాతర ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**సూర్య, ఇల్లందకుంట**

అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలు ఈనెల 25 నుండి ఏప్రిల్ 6 వరకు జరగనున్న నేపథ్యంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఏర్పాట్లను పరిశీలించారు.జాతర సమయంలో ట్రాఫిక్ నిబంధనలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా పార్కింగ్ స్థలం, చలువ పందిళ్లు, క్యూలైన్లు, టాయిలెట్స్, లైటింగ్, ఎల్ఈడి స్క్రీన్,మంచి నీటి సదుపాయాలను ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. కళ్యాణం జరిగే ప్రదేశంలో భక్తులు ఒకరిమీద మరొకరు పడకుండా పకడ్బందీగా ఏర్పాట్లు ఉండాలని (మిగతా 8లో)



### హోటళ్లు, టిఫిన్ సెంటర్లపై
## అధికారుల దాడులు
### - 22 గ్యాస్ సిలిండర్లు స్వాధీనం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని పలు హోటళ్లు, టిఫిన్ సెంటర్లపై సివిల్ సప్లై అధి కారులు సోమవారం దాడులు నిర్వహించి వాటిల్లో అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా వాడుతున్న 22 డొమెస్టిక్ సిలిండర్లను పట్టుకొని సీజ్ చేశారు. ఇరాన్ - ఇజ్రాయిల్ యుద్ధం నేపథ్యంలో గ్యాస్ సిలిండర్ల కొరత ఉన్న నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హుజురాబాద్‌లోని హోటల్స్, టిఫిన్ (మిగతా 8లో)





నేటి దినపత్రిక **సూర్య**

www.suryaa.com

**జగిత్యాల**

మంగళవారం 24 మార్చి 2026




# పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



పదవ తరగతి వార్షిక పరీక్షల సందర్భంగా సోమవారం జగిత్యాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఓల్డ్ ) పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో నిర్వహణ విధానం, ప్రశ్నపత్రాల భద్రత, హాల్ టికెట్ల పరిశీలన ప్రక్రియలను ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. పరీక్షా గదుల్లో వెలుతురు, తాగునీరు, శౌచాలయాల నిర్వహణ సక్రమంగా ఉన్నాయా అనే విషయాలను పరిశీలించారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ సక్రమంగా కొనసాగాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.విద్యుత్ సరఫరా అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు.పరీక్షలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వారి వెంట డిఇఒ కె.రాము, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో నియోజకవర్గ సమస్యలపై ఎమ్మెల్యే సంజయ్ ప్రస్తావన

**సూర్య కోరుట్ల టౌన్**

**- ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై ప్రశ్నలు**



ఈ రోజు అసెంబ్లీలో కోరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్ ప్రభుత్వాన్ని నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న 5 డీఏలు ఎప్పుడు విడుదల చేస్తారో స్పష్టమైన టైమ్‌లైన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన పెన్షన్ బకాయిలు, ఇతర ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగులు మరియు పెన్షనర్ల ఆర్థిక సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాల్సిన బాధ్యత ఉందని ఆయన పేర్కొన్నారు.

**- వ్యాపార సముదాయాల్లో కార్మికుల సమస్యలు**

మెట్‌పల్లి, కోరుట్ల ప్రాంతాల్లోని వ్యాపార సముదాయాల్లో సెల్ పాయింట్స్, కిరాణా దుకాణాలు, బట్టల షాపులు మరియు ఇతర వ్యాపార సంస్థలు పనిచేస్తున్న కార్మికుల పరిస్థితి దయనీయంగా ఉందని డా. సంజయ్ గారు తెలిపారు.ఈ కార్మికులకు ఎలాంటి ఉద్యోగ భద్రత లేకపోవడం, తక్కువ జీతాలు పొందడం, సామాజిక భద్రతా పథకాలు అందకపోవడం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని అన్నారు.వారి సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ప్రభుత్వ పరంగా సహాయం అందించాలని, కనీస వేతనాలు, భద్రతా పథ కాలు అమలు చేయాల ని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలోని ఉద్యోగులు, పెన్షనర్లు మరియు చిన్న వ్యాపారాల్లో పనిచేసే కార్మికుల సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాలని, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్ డిమాండ్ చేశారు.

## అమ్మా చారిటబుల్ ట్రస్ట్ రైస్ బ్యాగ్ ఛాలెంజ్ పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య మెట్‌పల్లి**



అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేపట్టిన రైస్ బ్యాగ్ చాలెంజ్ పోస్టర్ ను ఆర్డిఓ నరసింహారావు సోమవారం ఆవిష్కరించారు. దేశం కోసం, దేశ స్వాతంత్ర్యం కోసం బలిదానమైన భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు ప్రాణత్యాగానికి గుర్తుగా వారిని స్మరిస్తూ, బలిదాన్ దివాస్ సందర్భంగా నిరుపేదలకు, రోజు వారి కూలీలకు, హాస్పిటల్ కు వచ్చే పేషెంట్ లకు ప్రతి ఒక్కరికి ప్రతిరోజు అన్నదానాన్ని ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి కడుపునిండా భోజనం పెట్టాలనే ఉద్దేశ్యంతో రైస్ బ్యాగ్ ఛాలెంజ్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు అమ్మా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పుల్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పుల్ల జగన్, బండరీ శివ, పొన్నం శ్రీనివాస్, పారిపెల్లి హరీష్, వేముల శివ, ఉదయ్ కుమార్, తోట అజయ్ పాల్గొన్నారు.

## కవయిత్రి సింగం పద్మకు ఉగాది పురస్కారం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం సభ్యురాలు ప్రముఖ కవయిత్రి సింగం పద్మకు ప్రముఖ సినీ హాస్య నటులు బాబు మోహన్ చేతుల మీదుగా ఉగాది పురస్కారం అందజేశారు. హైదరాబాద్ పద్మశాలి టెక్స్ టైల్స్ లైఫ్ స్టైల్ ఎక్స్ పో ఆధ్వర్యంలో ఈ పురస్కారాన్ని కె బి ఆర్ కన్వెన్షన్ హైదరాబాద్‌లో ఆదివారం రాత్రి అందజేశారు.ఈ అవార్డు సాహిత్య పరంగా నాకు మరింత బాధ్యత పెంచిందని సింగం పద్మ అన్నారు. ఈ అవార్డు పట్ల కళాశ్రీ అధినేత గుండేటి రాజు, అడ్మిన్స్ అయిత అనిత, మద్దెల సరోజన, లక్కరాజు శ్రీలక్ష్మి, ములస్తం లావణ్య, మాడిశెట్టి శ్రీనివాస్, ఓదెల గంగాధర్, రుద్రాంగి కమల తదితరులు అభినందించారు.

## బిజెపి పార్టీ నాయకుల ముందస్తు అరెస్ట్

**సూర్య మేడిపల్లి**



రాష్ట్రంలో రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పరిపాలన వైఫల్యాలను, సీఎం రేవంత్ రెడ్డి ఒంటెద్దు పోకడలను ఎండగాడుతూ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపునివ్వగా ముందస్తుగా సోమవారం రోజు మేడిపల్లి పోలీసులు మేడిపల్లి, భీమారం రెండు మండలాల బిజెపి పార్టీ నాయకులను అరెస్టు చేశారు. అరెస్టులో మేడిపల్లి, భీమారం బిజెపి పార్టీ ప్రెసిడెంట్ లు చిట్యాల సురేష్, నాగం శివకుమార్, పార్లమెంట్ కో- కన్వీనర్ క్యాతం దశరథ్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎస్ ఎన్ రెడ్డి, కిషన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నాడి జలపతి రెడ్డి, వెంకట్రావుపేట్ మాజీ సర్పంచ్ జగన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గోస్కి మధులను అరెస్టు చేశారు.

## ఎక్స్ ఫ్లోరా ఒలంపియాడ్ రాష్ట్రస్థాయి పోటీల్లో కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ

**సూర్య రాయికల్**




ఎక్స్ ఫ్లోరా ఒలంపియాడ్ రాష్ట్రస్థాయి పోటీల్లో రాయికల్ పట్టణానికి చెందిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.గత నెల 14న ఢిల్లీ వారిచే నిర్వహించిన ఎక్స్ ఫ్లోరా ఒలంపియాడ్ పరీక్షల్లో కృష్ణవేణి పాఠ శాల విద్యార్థులు పాల్గొని రీజనల్(స్టేట్) స్థాయిలో మొదటి ర్యాంకు ఎ. ప్రజ్వల్,రెండవ ర్యాంకు ఆర్.శ్రవణ్ లు సాధించారు. వీరికి ఈ నెల 25న హైదరాబాద్ రవీంద్రభారతిలో విశ్రాంత ఐఎఎస్ ఆఫీసర్ డా.జయప్రకాశ్ నారాయణ, ఇతర ప్రముఖుల చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థు లను పాఠశాల డైరెక్టర్ జె.తిరుపతి రావు,ప్రిన్సిపల్ జె. వేణుగోపాలరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

## ప్రజావాణికి 46 దరఖాస్తులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రజావాణి అర్జీలపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 46 ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు బి. ఎస్. లత, బి. రాజ గౌడ్, ఆర్డీవోలు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జడలకు ఉత్తమ సేవ పురస్కార్

**సూర్య మెట్‌పల్లి**



పట్టణానికి చెందిన సామాజిక సేవకుడు జడల ప్రభాకర్ ఉత్తమ సేవ పురస్కార్ అవార్డును అందుకున్నారు. తెలంగాణ చేనేత ఐక్యవేదిక, బిజినెస్ నెట్వర్క్ ఆధ్వర్యంలో సంయుక్తంగా హైదరాబాద్ ఎల్బీనగర్‌లో ఏబి కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన ఉగాది పుష్కరాలలో భాగంగా జడల ప్రభాకర్ నేతకు ఉత్తమ సేవ పురస్కారాన్ని అందించి ముఖ్య అతిథిగా పాల్గొన్న నటుడు మాజీ మంత్రి బాబు మోహన్ చేతుల మీదుగా సన్మానించారు అవార్డు గ్రహీత ప్రభాకర్ పేదవారికి పెళ్లిలకు పుస్తెలు మట్టెలు, స్కూల్ పిల్లలకు డ్రెస్సులు పరీక్ష సామాగ్రి అందించినందుకుగాను సామాజిక సేవ అవార్డును అందించారు.

## డిప్యూటీ రేంజ్ అధికారికి ప్రశంసా పత్రం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రపంచ అటవీ దినోత్సవం 21 మార్చ్ పురస్కరించుకొని అటవీ శాఖలో అత్యంత ప్రతిభ చూపెట్టిన వారికి సోమవారం అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ అవార్డును ప్రధానం చేయడం జరిగింది. ఇందులో బాగంగా జగిత్యాల డిప్యూటీ రేంజ్ అధికారి రవి కుమార్ విధుల్లో ప్రతిభ కనబర్చినందుకు గాను మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ ప్రధాన సంరక్షణ అధికారి సువర్ణ, విశాఖ ప్రత్యేక కార్యదర్శి నదీమ్, అటవీ సంరక్షణ అధికారి ప్రియాంక వర్గీస్ ఇతర అటవీ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కళ్యాణ మహోత్సవానికి హాజరుకావాలని ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

**సూర్యరాయికల్**



ఈ నెల 27న శ్రీరామనవమి మహోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని తాట్లవాయి, రామాజీపేట గ్రామాల్లో నిర్వహించనున్న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి హాజరుకావాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను కలిసి ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రిక అందజేశారు.ఈ కార్యక్రమంలో తాట్లవాయి గ్రామ సర్పంచ్ ఆకుల మల్లేశం,ఉపసర్పంచ్ నారాయణ,సీనియర్ నాయకులు సురేందర్ నాయక్, సంతోష్ నాయక్, సర్పయ్య, కౌన్సిలర్ గంగాధర్‌లు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

మంగళవారం 24 మార్చి 2026



# ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జనగణన చేయాలి

## - శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి - కలెక్టర్ గరిమ అగ్రవాల్

**సూర్య, రాజన్న సిరిసిల్ల**

జనగణన – 2027ను ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జనగణన 2027 లో భాగంగా లిసెన్సస్ మానిటరింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్ పోర్టల్, మొబైల్ యాప్, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో హౌస్ లిస్టింగ్, బ్లాక్స్ డిజిటల్ విధానంలో సిద్ధం చేయడం, ఎన్యూమ రేటర్లు, సూపర్వైజర్ల నియామకం తదితర అంశాలపైలి పై చార్జ్ సహాయకులు, సాంకేతిక సహాయకులుకు శిక్షణ కార్యక్రమం జిల్లా సమీకృత కార్యాలయం సముదాయంలో సోమవారం ప్రారంభించారు. కలెక్టర్ హాజరై మాట్లాడారు.



రాష్ట్రంలో డిజిటల్ విధానంలో జరిగే మొదటి జనగణనని వెల్లడించారు. మొదటి దశలో మే 11 వ తేదీ నుంచి జూన్ 09 వ తేదీ వరకు ఇండ్ల గణన నిర్వహిస్తారని, రెండో దశ ఫిబ్రవరి 2027లో వ్యక్తుల వారిగా సమాచారం సేకరిస్తారని తెలిపారు.ప్రభుత్వ పథకాలను రూపకల్పనకు, వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు జనగణన చాలా ఉపయోగపడుతుందని తెలిపారు.ఆరోగ్య, అక్షరాస్యత, జనాభా, లింగ నిష్పత్తి, వలసలు, ఉపాధి నివాస స్థితి తదితర అంశాల వివరాలు జనగణనతో ప్రభుత్వం వద్ద ఉంటాయని వెల్లడించారు. శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని బాధ్యతల నిర్వహణలో ఎంతో కీలకమని స్పష్టం చేశారు. వివరాలు పక్కాగా సేకరించి నమోదు చేయించాలని ఆదేశించారు.శిక్షణలో జిల్లా ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి, గణాంక అధికారి సంపత్, డైరెక్టర్ ఆఫ్ సెన్సెస్ ఆపరేషన్ నుంచి స్టాటిస్టికల్ ఇన్వెస్టిగేటర్స్ శ్రేయ, శిరీష పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

## - కలెక్టర్ గరిమ అగ్రవాల్

**సూర్య, రాజన్న సిరిసిల్ల**

సమస్యల పరిష్కారానికే ప్రజావాణి నిర్వహిస్తున్నామని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి.. ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించి.. పరిష్కారానికి ఆదేశించారు. మొత్తం 167 అర్జీల రాగా, సంబంధిత అధికారులకు అందజేశారు.రెవెన్యూ శాఖకు 62, గృహ నిర్మాణ శాఖకు 28, డీఆర్డీఓకు–19, జిల్లా పంచాయతీ కార్యాలయం 9, ఉపాధి కల్పన అధికారి, స్పెషల్ డిప్యూటీ



కలెక్టర్, ఎస్పీ కార్యాలయానికి 5 చొప్పున, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కు 4, జిల్లా విద్యాధికారి, జిల్లా వైద్యాధికారి, జిల్లా సంక్షేమ శాఖ, నీటి పారుదల శాఖ, సెస్ ఎండీకి 3 చొప్పున, జిల్లా పౌర సరఫరాల శాఖ, మైనింగ్ శాఖ అధికారి, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయం, లీడ్ బ్యాంక్ మేనేజర్‌కు 2 చొప్పున, మత్స్య శాఖ అధికారి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి, ఈడీఎం, ఈఈ ఆర్ అండ్ బీ, మిషన్ భగీరథ, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల,సబ్ రిజిస్టర్ సిరిసిల్లకు ఒకటి చొప్పున వచ్చాయి. వాటిని సంబంధిత కార్యాలయాలకు పంపించారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేముల వాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాబాయ్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి కళ్యాణోత్సవానికి విస్తృత ఏర్పాట్లు

**సూర్య, వేములవాడ**

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 27న జరగనున్న శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం సందర్భంగా ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఈసారి ఆలయ పార్కింగ్ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శివార్చన వేదికపై శ్రీ సీతారాముల వారి కళ్యాణోత్సవం నిర్వహించనున్నారు. భక్తులు సౌకర్యంగా కళ్యాణోత్సవాన్ని వీక్షించేందుకు 15 సెక్టార్లుగా విభజించి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.కార్యక్రమాన్ని భక్తులు స్పష్టంగా వీక్షించేందుకు ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు



చేయనున్నారు. అలాగే భద్రతా దృష్ట్యా బ్యారికేడ్లు ఏర్పాటు చేయడంతో పాటు భక్తులు నడవడానికి గ్రీన్ మ్యాట్లు పరచనున్నారు.భక్తుల కోసం త్రాగు నీరు, మజ్జిగ వంటి పానీయాలు అందుబాటులో ఉంచనున్నారు. కళ్యాణోత్సవం అనంతరం స్వామివారిని దర్శించుకునేందుకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని చలువ పందిళ్లు, టెంట్లు,విద్యుత్ దీపాలు, కూలర్లు ఏర్పాటు చేయడంతో పాటు భక్తులకు స్వామివారి అన్నప్రసాదం పంపిణీ కూడా నిర్వహించనున్నారు. శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆలయ ఈవో ఎల్ రమాదేవి ఆలయ ఉద్యోగులకు సూచించారు.

# బడ్జెట్‌లో రైతు సంక్షేమానికి పెద్ద పీట వేసిన ప్రజా ప్రభుత్వం

## - ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి

**సూర్య, రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రంలో సోమవారం స్థానిక ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి విలేకరులతో మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం బడ్జెట్లో రైతులకు పెద్దపీట వేసిందని రైతు పక్షపాతి అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణలో రైతులకు అసెంబ్లీలో డిప్యూటీ సీఎం ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క రైతులకు రాష్ట్ర 2026–27వార్షిక బడ్జెట్లో వ్యవసాయ రంగానికి 23,179 కోట్లు కేటాయించడం హర్షనీయమని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీతో పాటు రైతు భరోసా రైతు బీమా వంటి సంక్షేమ పథకాలను భారతదేశంలో ప్రవేశపెట్టిన ఏకైక ప్రభుత్వమే ప్రజా ప్రభుత్వమని అన్నారు. నిన్నటి రోజున సిద్దిపేట జిల్లా నర్మెట లో రైతును రాజును చేయడమే లక్ష్యంగా ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ప్రారంభించి, వ్యవసాయంలో లాభసాటి పంటలైన ఫామ్ ఆయిల్ వివిధ వాణిజ్య పంటలను వేసే విధంగా రైతులను ప్రోత్సహించాలని సాగునీరు అందించే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వస్తుందని అన్నారు. వేములవాడ నియోజకవర్గంలో ప్రభుత్వ



విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రైతులకు అండగా నియోజకవర్గంలోని అనేక చెరువులు నింపడం కోసం ఎల్లంపల్లి నుండి నీటిని తీసుకురావడమే కాకుండా గత ప్రభుత్వం అర్ధాంతరంగా ఆపివేసిన కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టును పూర్తి చేయడం జరుగుతుందని రాబోయే కాలంలో రైతులకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి విక్రమార్క ఈ ప్రాంత ఎమ్మెల్యే ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్ లకు రైతుల పక్షాన ఈ ప్రాంత ప్రజల పక్షాన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.

# టీపీఎస్ ఏర్పాటుకు పరిశీలించిన కలెక్టర్

## - సిరిసిల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సందర్శన

**సూర్య, రాజన్న సిరిసిల్ల**

తెలంగాణ పబ్లిక్ స్కూల్ (టీపీఎస్) ఏర్పాటుకు కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం పరిశీలించారు.



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యాలయంలో స్కూల్,జూనియర్ కళాశాల కొనసాగుతుండగా, పరిశీలించి.. విద్యార్థుల సంఖ్య, ఎన్ని గదులు, ఎంత విస్తీర్ణంలో ఉందో ఆరా తీశారు.గ్రౌండ్, కంప్యూటర్ ల్యాబ్ కూడా పరిశీలించారు.పరిశీలనలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, తహసీల్దార్ మహేష్ కుమార్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పోతుగల్‌లో అక్రమ ఇటుక బట్టీలు...

## - వలస కూలీలకు కష్టాలు... - కూలీ మృతి వివాదం...

**సూర్య, ముస్తాబాద్**

ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీలు కొనసాగుతున్నాయి.ఎల్లమ్మ గుడి సమీపంలోని వ్యవసాయ భూముల్లో గత ఐదేళ్లుగా అనుమతులు లేకుండా ఈ



బట్టీలు నిర్వహిస్తున్నారని కాంగ్రెస్ ఎన్నారై సెల్ జిల్లా అధ్యక్షులు తోట ధర్మేందర్ అన్నారు.ఒడిశా నుంచి వచ్చిన వలస కూలీలకు కనీస వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని.ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలో ఒక కూలీ మృతి చెందగా, ఘటనను కప్పిపుచ్చే ప్రయత్నం జరుగుతోందని ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు సోమవారం రోజున ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.

# పంటకు..."చీరలే రక్షణ"

## - వన్య ప్రాణులతో అన్నదాతకు అవస్థలు

**సూర్య, గంభీరావుపేట**

యాసంగి వరి సాగు నారు మడి మొదలు పెట్టిన పుటి నుండి వన్య ప్రాణుల భారీ నుండి పంటలు



కాపాడుకోవడానికి అన్నదాతలు పడరాని పాట్లు పడుతున్నారు. వన్య ప్రాణుల దాడులు రైతన్నలను కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. పంటలు కాపాడుకోవడానికి రైతులు నాన్న తంటాలు పడుతున్నారు. గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలోని ఓ రైతు పొట్ట దశలో ఉన్న వరి పొలం చుట్టూ ఇలా చీరలు కట్టి పంట పొలాన్ని కాపాడుకుంటున్నాడు.

# పోతుగల్ సర్పంచ్‌పై ఉపసర్పంచ్, వార్డు సభ్యుల ఫిర్యాదు

## - ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతి - విచారణకు హామీ

**సూర్య,ముస్తాబాద్**

ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో సర్పంచ్ వ్యవహార శైలిపై ఉప సర్పంచ్



కోల కృష్ణతో పాటు 11 మంది వార్డు సభ్యులు కలెక్టర్‌కు సోమవారం రోజున ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ ప్రమాణ స్వీకారం నుండి గ్రామ పాలనలో సభ్యులకు సమాచారం ఇవ్వకుండా, ఆమె భర్త పెద్దిగారి శ్రీనివాస్ జోక్యం చేసుకుంటూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.ఈ నెల 11న రైతువేదికలో గ్రామసభ అనంతరం పంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించాలనగా మీటింగ్ రూమ్‌కు తాళం వేసి ఇవ్వలేదని తెలిపారు. ఈ వ్యవహారంపై కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయగా,సంబంధిత అధికారులతో విచారణ జరిపించి తప్పులు ఉంటే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

# 6 గ్యారంటీలు ఎక్కడ..?

## - కాంగ్రెస్ వైఫల్యాలపై కదిలిన బీజేపీ శ్రేణులు



**సూర్య, తిమ్మాపూర్**

ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసే బీజేపీ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేస్తే భయపడే ప్రసక్తే లేదు అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును కాలరాస్తోందని ఆయన మండిపడ్డారు. అమలుగాని 420 హామీలు, 6 గ్యారంటీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు ఇచ్చిన “చలో అసెంబ్లీ” పిలుపు రాష్ట్ర రాజకీయాల్లో వేడిని పెంచింది. ఈ క్రమంలో సోమవారం ఉదయం తిమ్మాపూర్ మండల బీజేపీ నాయకులను, కార్యకర్తలను ఎల్ఎండీ పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకోవడాన్ని నాగేశ్వర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చేముందు ఆచరణ సాధ్యం కాని 420 వాగ్దానాలు ఇచ్చి, ఇప్పుడు ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. 6 గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, వాటి ఊసే ఎత్తడం లేదని ధ్వజమెత్తారు. ప్రజా సమస్యలపై గళమెత్తుతుంటే పోలీసులను అడ్డుపెట్టుకొని అణచివేయాలని చూడటం దుర్మార్గమన్నారు. ముందస్తు అరెస్టులు420 హామీలు.. ప్రభుత్వ భయానికి నిదర్శనమని పేర్కొన్నారు. అరెస్టులకు భయపడే వారు ఎవరూ బీజేపీలో లేరని, ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడతామని హెచ్చరించారు. ప్రజల కోసం జైలుకు వెళ్లడానికైనా, ఎంతటి పోరాటానికైనా తాము సిద్ధమని ప్రకటించారు. బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, మాజీ ఎంపీటీసి ఎడ్ల జోగిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు చింతం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల. తిరుపతి రెడ్డి, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, ఓబీసీ మోర్చా జిల్లా అధికారప్రతినిధి రాజు గౌడ్, జంగ సునీల్ రెడ్డి, వేల్పుల ఓదయ్య, రేగూరి సుగుణాకర్, దూల్గుంటి శేఖర్ రెడ్డి, కిన్నెర ముత్తిలింగం, యాదగిరి తదితరులను ఎల్ఎండి ఇంచార్జి ఎస్సై అన్వర్ ఆధ్వర్యంలో ఏఎస్ఐ తిలక్ ముందస్తుగా అదుపులోకి తీసుకొని వివరాలు నమోదు చేసుకున్నారు.

## మద్యం తాగి డ్రైవింగ్ చేసిన వారికి సామాజిక సేవ శిక్ష

**సూర్య కరీంనగర్**



ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి మద్యం సేవించి వాహనం నడిపిన ఇద్దరికి కోర్టు వినూత్న శిక్ష విధించింది. జరిమానా చెల్లించలేకపోవడంతో ఒకరికి 3 రోజులు, మరొకరికి 6 రోజులు సామాజిక సేవ చేయాలని ఆదేశించింది. రాజస్థాన్‌కు చెందిన తేజ్ సింగ్‌కు రూ. 2,000 జరిమానా విధించగా, చెల్లించకపోవడంతో సామాజిక సేవ విధించారు. తిమ్మాపూర్‌కు చెందిన బోనాల సాయికృష్ణకు రూ. 5,000 జరిమానాతో పాటు 6 రోజుల సామాజిక సేవ శిక్ష విధించారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.



## ‘చలో అసెంబ్లీ’కి తరలి వెళుతున్న బిజెపి నేతల అరెస్ట్

**సూర్య కరీంనగర్**

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శిస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు ‘చలో అసెంబ్లీ ‘కి పిలుపునిచ్చిన నేపథ్యంలో కరీంనగర్ బిజెపి జిల్లా నేతలు తరలి వెళుతున్న క్రమంలో పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడ్ ను ముందస్తుగా కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు నేతృత్వంలో చలో అసెంబ్లీ ప్రోగ్రామ్ను శాంతియుతంగా చేపట్టడానికి బిజెపి నేతలు బయలుదేరితే పోలీసులు జిల్లావ్యాప్తంగా ఎక్కడికక్కడ నాయకులు కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. రెండున్నరేళ్లు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను, ముఖ్యంగా ఆరు గ్యారెంటీలను నెరవేరలేదని మండిపడ్డారు. బడ్జెట్లో విద్య, వైద్య రంగాలకు నామమాత్రంగానే నిధులు కేటాయించి చేతులు దులుపుకుం దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవినీతి, అరాచక, కమిషన్ల పాలన కొనసాగి స్తుందని ఆయన ఈ సందర్భంగా త్రీవ వ్యాఖ్యలు చేశారు. బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దూబల శ్రీనివాసును పట్టణ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.

## స్కాలర్షిప్స్ విద్యార్థులకు భిక్ష కాదు,విద్యార్థుల హక్కు

### - కరీంనగర్ జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు

**సూర్య కరీంనగర్**



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్– కరీంనగర్ జిల్లా కేంద్రంలో పెండింగ్ లో ఉన్న 9,500 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని కరీంనగర్ లోని బొమ్మకల్ బైపాస్ రోడ్ లో ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులతో కలిసి రాస్తారోక్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న విద్యార్థులకు స్కాలర్షిప్ ఇవ్వకపోవడం సిగ్గుచేటని అని అన్నారు, విద్యాశాఖ లో ఎన్నో సమస్యలు ఉన్నప్పటికీ రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి కనీసం 15%శాతం బడ్జెట్ కేటాయించకుండా విద్యారంగాన్ని నాశనం చేసే కుట్ర చేస్తున్నా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యా కమీషన్ నివేదికను తిరస్కరించాలని, పెంచిన ఇంజనీరింగ్ ఫార్మా కళాశాలలలో ఫీజుల పెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలనీ లేదంటే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హాస్టల్స్ కో కన్వీనర్ నందు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళి, నగర కార్యదర్శి యోగేష్, శివ, ఆకాష్, అజయ్, యశ్వంత్, కాఫీ, నాగరాజ్, విద్యార్థులు పాల్గొన్నారు

## అద్విత స్కూల్ విద్యార్థుల విశిష్ట విజయాలు

**సూర్య కరీంనగర్**



అద్విత ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు క్రీడలు, విద్యా రంగాల్లో విశిష్ట ప్రతిభ కనబరిచారు. 10వ తరగతి విద్యార్థి వై. విశ్వక్ సేన్ ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ “నిహోన్ కప్–2026”లో గోల్డ్ మెడల్ సాధించాడు. అలాగే విద్యార్థులు ుాఖీ ఒలింపియాడ్ పరీక్షల్లో IMO, NSO, IEO విభాగాల్లో పలు గోల్డ్ మెడల్స్ సాధించారు. విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించిన వైస్ ప్రిన్సిపాల్ ఎం. దివ్యను పాఠశాల యాజమాన్యం అభినందించింది. చైర్మన్ కొమరయ్య సౌగాని, డైరెక్టర్ అనుదీప్ సౌగాని విజేతలను అభినందించగా, ప్రిన్సిపాల్ మాధురి శ్వేత సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉంటామని తెలిపారు.

## భగత్‌సింగ్, రాజుగురు, సుఖదేవ్ వర్ధంతి నిర్వహణ

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండలం చీమల కుంటపల్లి గ్రామంలో తెలంగాణ రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజుగురు, సుఖదేవ్‌ల 95వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు భామండ్ల రవీందర్ మాట్లాడుతూ విద్యార్థి యువత భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ వారికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో భామండ్ల కనకయ్య, రాజయ్య, పోశయ్య, నర్సయ్య, బోయిని రమేష్, ఆజాద్, శ్రీనివాస్, కనక లక్ష్మి, మల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో బీసీలకు అన్యాయం

### - టీఆర్పీ ఆందోళన, అఖిల్ పాషా విమర్శలు

**సూర్య కరీంనగర్**



రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు తగిన నిధులు కేటాయించలేదని టీఆర్పీ ఆధ్వర్యంలో కరీంనగర్‌లో నిరసన చేపట్టారు. రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా నేతృత్వంలో నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ముట్టడికి యత్నించారు. పోలీసులు వారిని అరెస్ట్ చేసి పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌కు తరలించారు. ఈ సందర్భంగా అఖిల్ పాషా మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ హామీలు అమలు చేయలేదని, బీసీలకు న్యాయం చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరీంనగర్ ఆదర్శ నగర్‌లో ఘనంగా ఈద్ మిలాప్

**సూర్య కరీంనగర్**



ఈద్ పర్వదినాన్ని పురస్కరించుకుని కరీంనగర్ పట్టణం ఆదర్శనగర్ లో బిజెపి మైనార్టీ మోర్చా నాయకులు మొహమ్మద్ బషీరుద్దీన్ , మొహమ్మద్ అజారుద్దీన్ ల ఆధ్వర్యంలో ఘనంగా ఈద్ మిలాప్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. సమాజంలో ఐక్యతను మరింత బలపరుస్తూ, సామరస్యానికి ఈద్ మిలాప్ ఈ ప్రోగ్రాం ద్వారా సందేశాన్ని అందించింది. హిందూ ,ముస్లిం సమాజాలకు చెందిన అనేక మంది ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, సోదరభావం సామరస్యాన్ని ప్రతిబింబించారు. ఈ కార్యక్రమానికి నగరంలోని ప్రముఖులు , కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, ప్రముఖ సామాజిక సేవకులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. హిందూ ,ముస్లిం సమాజాలకు చెందిన అనేక మంది ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, సోదరభావం మరియు సామరస్యాన్ని ప్రతిబింబించారు. ఈ సమావేశంలో శాంతి, ఐక్యత మరియు పరస్పర గౌరవం వంటి విలువలను ప్రతిపాదించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు హాజరైన అతిథులందరికీ హృదయపూర్వక స్వాగతం పలికారు. నగర ప్రముఖులు, కార్పొరేటర్లను శాలువాలతో సన్మానించారు. ఈద్ మిలాప్ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు మహమ్మద్ బషిరోద్దీన్ , మహమ్మద్ అజారుద్దీన్‌లు కృతజ్ఞతలు తెలిపారు.

## గుప్పెడు బియ్యం - పప్పు సేకరణతో సేవా కార్యక్రమం

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం నైబర్ హుడ్ సెంటర్‌కు కొత్తపల్లి గ్రామానికి చెందిన మహాలక్ష్మి గ్రామైఖ్య సంఘం సభ్యులు గుప్పెడు బియ్యం, గుప్పెడు పప్పు సేకరించి అందజేశారు. వి.ఓ.ఏ, వి.ఓ.ఎల్ సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ఏపీఎం, సీసీ,మండల సమాఖ్య సిబ్బందికి సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మహాలక్ష్మి గ్రామైఖ్య సంఘానికి నైబర్ హుడ్ సెంటర్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## ALMSC కమిటీ నియామకం

**సూర్య తిమ్మాపూర్**



కొత్తపల్లి గ్రామంలో ALMSC కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కమిటీ ఏర్పాటు చేశారు .సమావేశంలో కమిటీ చైర్మన్‌గా గ్రామ సర్పంచ్ ,సభ్యులుగా ఖఅఎ , అంగన్వాడీ టీచర్,తల్లులతో కలిపి ఏర్పాటు చేశారు.

## స్వాతంత్ర్య అమరవీరులకు ఘనంగా నివాళులు

**సూర్య తిమ్మాపూర్**



స్వాతంత్ర్య సంగ్రామ పోరాటం బ్రిటీష్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఒకేసారి ఉరితీయబడ్డ ముగ్గురు అమరవీరులకు సోమవారం బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ ప్రభుత్వం తో పోరాటం చేస్తూ పట్టుబడిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లను మార్చి 23 న ఒకేసారి ఉరితీసిన రోజని పేర్కొన్నారు. భారత ప్రభుత్వ ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం వారి త్యాగాలను ప్రజలకు తెలిసేలా షహీద్ దివస్ పేరుతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని అన్నారు. వారి యొక్క దేశభక్తి అమూల్యమైనదని అన్నారు. వారి త్యాగాలను విస్మరించకుండా, ఆశయాల సాధనలో యువత నడుంబిగించాలని కోరారు. తిమ్మాపూర్ రాజీవ్ రహదారి మధ్యలో ఏర్పాటు చేసిన ముగ్గురు అమం్‌వీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,మాజీ ఎంపీటీసి ఎడ్ల జోగిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, మండల ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి,బిజెవైఎం మండల అధ్యక్షులు గడ్డం అరుణ్, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, ఓబీసి జిల్లా అధికార ప్రతినిధి రాజు గౌడ్, మండల కార్య దర్శి జంగ సునీల్ రెడ్డి,రేగూరి సుగుణాకర్, వేల్పుల ఓదయ్య, కిన్నెర ముత్తిలింగం, గొల్లపల్లి యాదగిరి, దూల్గుంటి శేఖర్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ ఏర్పాటును నిరసిస్తూ సిర్సపల్లి గ్రామస్తుల దీక్ష

**సూర్య, హుజురాబాద్**

రాష్ట్ర ప్రభుత్వం పిపిపి పద్ధతిలో డబ్ల్యూటీఈ రూపంలో ఏర్పాటు చేయతలపెట్టిన డంపింగ్ యార్డ్ ఏర్పాటును నిరసిస్తూ సోమవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద డంపింగ్ యార్డ్ వ్యతిరేక అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో సిర్సపల్లి గ్రామస్తులు దీక్ష చేప ట్టారు. దీక్షకు ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనం తరం దీక్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభు త్వం హుజురాబాద్ పట్టణ శివారులోని గణేష్ నగర్ - సిర్సపల్లిల మధ్య ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డ్ వల్ల ఈ ప్రాంతంలోని ప్రజలకు తీవ్రమైన నష్టం వాటిల్లుతుందన్నారు. ఈ డం పింగ్ యార్డ్ వల్ల వాతావరణ కలుష్యం, నీటి కాలుష్యం పెరిగిపోవడమే కాకుండా దుర్వాసన, చర్మవ్యాధులు, క్యాన్సర్ మొదలైనటువంటి ప్రజలకు వస్తాయని అన్నారు. ఇతర జిల్లాలలో ప్రజలు వద్దనుకున్న డంపింగ్ యార్డ్‌ను హుజు రాబాద్ ప్రాంతంలో ఏర్పాటు చేయడానికి ప్రభు త్వం ముందుకు రావడం దారుణమని అన్నారు.



15 కిలోమీటర్ల మేర డంపింగ్ యార్డ్ వల్ల అనేక నష్టాలు ఉన్నాయని, ప్రభుత్వం చూస్తూ చూస్తూ ప్రజల ఆరోగ్యానికి నష్టం కలిగించే కర్మాగారాన్ని ఏర్పాటు చేయడం ఏమిటని వారు ప్రశ్నించారు. ప్రభుత్వం డంపింగ్ యార్డ్ ఏర్పాటు ప్రతిపాదన విరమించే వరకు శాంతియుత పద్ధతిలో నిరసన తెలుపుతామని అన్నారు. రాజకీయలకు అతీ తంగా ఈ దీక్షకు అన్ని పార్టీల నాయకులు మద్దతు తెలుపుతున్నారని అన్నారు. ఇది కేవలం ప్రజల ఆరోగ్య రక్షణ కోసం చేపట్టిన దీక్షలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ కన్వీనర్ పలకల ఈశ్వర్ రెడ్డి, సిర్సపల్లి గ్రామ సర్పంచ్ పోసాని రామారావు, రాజపల్లి సర్పంచ్ కట్కూరు మల్లారెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి, జయన్న ఫౌండేషన్ అధినేత గుడిపాటి జయపాల్ రెడ్డి, గ్రామ ప్రముఖులు ఎడ్ల విజయ్ కుమార్, వేమారెడ్డి వెంకట్ రెడ్డి, హనుమంత రావు, వేల్పుల రత్నం, వేల్పుల ప్రభాకర్, వెంకన్న, లక్ష్మణమూర్తి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**- ప్రముఖుల సంఘీభావం...**

డంపింగ్ యార్డ్ ఏర్పాటును నిరసిస్తూ సిర్సపల్లి గ్రామస్తులు చేపట్టిన దీక్షకు పలువురు ప్రము ఖులు మద్దతుగా శిబిరం వద్దకు వచ్చి సంఘీ భావం తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ ఎల్లయ్య, రాముల కుమార్, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారపు రామచంద్రం, మారేపల్లి శ్రీనివాస్, తునికి వసంత్, డాక్టర్ శేఖర్, కౌన్సిలర్ ఖాలిక్ హుస్సేన్, టూప్ర జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్దన్, కొలిపాక సమ్మయ్య, మార్త రవీందర్, కళ్లెపు రాఘవ రావు, పందిలా సురేందర్, చిలకమారి శ్రీనివాస్, ఉప్పు శ్రీనివాస్ పటేల్, సురేందర్, ఉప సర్పంచ్ శివాజీ, ఆకుల సదానం దం తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పర్శ హన్మండ్లు...

**సూర్య, గంభీరావుపేట**



గంభీరావుపేట మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన మొగులాల దేవరాజు గౌడ్ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు పరామర్శించి, క్వింటల్ బియ్యం ను అందజేశారు.బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఇక్కడ ఉప సర్పంచ్ మెతుకు బాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చేట్టి రవి, వార్డు మెంబెర్ గేరిగంటి నరేష్, ముదిరాజ్ సంఘము అధ్యక్షుడు చిరంజీ శంకర్, నాయకులు అంబటి దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**- రుద్రంగి తహసిల్దార్ పుష్పలత**

**సూర్య, రుద్రంగి**



విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహి స్తూ, అన్ని వసతులు కల్పించాలని రుద్రంగి తహసిల్దార్ పుష్పలత అన్నారు. సోమవారం రుద్రంగి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని తహసిల్దార్ పుష్పలత తనిఖీ చేసి విద్యార్థుల అరోగ్య పరిస్థితితో పాటు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యా బోధన, వంట గది, కూరగాయలు, కోడిగుడ్లు, భోజన మెనూ, ఉపాధ్యాయుల రిజిస్టర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన చదువుతో పాటు రుచికరమైన భోజ నం అందించాలని ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందికి సూచించారు. కస్తూర్బాగాంధీ పాఠశాలలోని భోజన మెనూ అమలు సరిగా అమలు చేయాల న్నారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఎలాంటి ఆలో చనలు పెట్టుకోకుండా పరీక్షలకు సిద్ధం అయి మంచి ఫలితాలు సాధించా లని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి మంకు వనితలతో పాటు ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యులకు ఐదు రోజుల శిక్షణ ప్రారంభం

**సూర్య, వీణవంక**



స్థానిక మండల పరిషత్ కార్యా లయంలో నూత నంగా ఎన్నికైన వార్డు సభ్యులకు తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018 పై ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం సోమ వారం ఘనంగా ప్రారంభమైంది. మార్చి 23 నుండి 28 వరకు కొనసాగే ఈ శిబిరంలో మండలంలోని 13 గ్రామ పంచాయతీలకు చెందిన వార్డు సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు శ్రీనివాస్ రెడ్డి, సురేష్ రాజు, కృష్ణలు వార్డు సభ్యులకు గ్రామ పరిపాలనపై అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రత, డ్రైనేజీ నిర్వహణ, వీధి దీపాల నిర్వహణ, రక్షిత త్రాగునీటి సరఫరా, హరితహారంలో భాగంగా మొక్కల పెంపకం, సంరక్షణ, గ్రామ పంచాయతీ అభివృద్ధిలో వార్డు సభ్యుల కీలక పాత్ర, అధికారాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిడిఓ కత్తి శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ... వార్డు సభ్యులు చట్టంపై అవగాహన పెంచుకుని, గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఎంపీఓ రావుల సురేందర్ కుమార్ మాట్లాడుతూ... పారదర్శక మైన పాలన అందించడంలో వార్డు సభ్యుల బాధ్యతను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, 13 గ్రామాల వార్డు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిరిసిల్ల పాస్టర్ ఫెలోషిప్ నూతన కార్యవర్గ ఎన్నిక..

**- అధ్యక్షుడిగా పాస్టర్ దేవదాస్ సోనా**

**సూర్య, రాజన్న సిరిసిల్ల**



సిరిసిల్ల పాస్టర్ ఫెలోషిప్ నూతన కార్యవర్గ ఎన్నికల ప్రక్రియ ఈ రోజు ప్రశాంతంగా జరిగింది. సిరిసిల్ల పట్టణ పరిధిలోని పాస్టర్లందరు కలిసి సోమవారం ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సభ్యులందరూ ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

**- నూతన కార్యవర్గ వివరాలు:**

అధ్యక్షులుగా పాస్టర్ దేవదాస్ సోనా,ఉపాధ్యక్షులుగా పాస్టర్ సోలోమోను, కార్యదర్శిగా పాస్టర్ జీవన్ బాబు,జాయింట్ సెక్రటరిగా పాస్టర్ విజయ్ కుమార్,కోశాధికారిగా పాస్టర్ జాన్, ఎన్నిక కాగాకార్యవర్గ సభ్యులుగా పాస్టర్ మోజస్, పాస్టర్ హెజ్కెలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భం గా నూతనంగా ఎన్నికైన ప్రతినిధులు మాట్లాడుతూ, రానున్న రోజుల్లో క్రైస్తవ సమాజం సర్వతోముఖాభివృద్ధికి, ఐక్యతకు తమ వంతు కృషి చేస్తామ ని స్పష్టం చేశారు. అనంతరం, దేవుని దీవెనలు, ఆశీర్వాదాలు ప్రజలందరి కీ మెండుగా కలగాలని, సమాజంలో శాంతియుత వాతావరణం వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ పాస్టర్లు అందరూ కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

## యువజన సంఘాల బలోపేతమే లక్ష్యం

**- జిల్లా యువజన అధికారి వెంకట్ రాంబాబు**

**సూర్య, వీణవంక**



గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ఏకం చేసి, వారిని అభి వృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా 'మై భారత్' కరీం నగర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువ మండల్ వికాస్ అభియాన్ కార్య క్రమం సోమవారం వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో ఉత్సా హంగా జరిగింది. మల్లారెడ్డిపల్లి యువ చైతన్య యూత్ క్లబ్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధికారి వెంకట్ రాం బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 6 రోజులుగా జిల్లాలోని 50 గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని విజయవం తంగా నిర్వహించినట్లు తెలిపారు. గ్రామీణ స్థాయిలోని యువజన సంఘా లను బలోపేతం చేయడమే ఈ అభియాన్ ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. యువజన సంఘాలు లేని గ్రామాల్లో కొత్త కమిటీలను ఏర్పా టు చేసి, వాటిని 'మై భారత్' జిల్లా విభాగంతో అనుసంధానం చేస్తారు. దీని ద్వారా భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ప్రతిష్టాత్మక కార్యక్ర మాల్లో గ్రామీణ యువత చురుగ్గా పాల్గొనే అవకాశం లభిస్తుందని, యువ తలోని నైపుణ్యాలను వెలికితీసి, వారిని సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆర్గనైజర్ కర్రె నాని యాదవ్ తో పాటు సమ్మయ్య, రాజయ్య, బిక్షపతి, రవి, స్వామి, శ్రీనివాస్, గణేష్, కుమార్, హరీష్, ప్రశాంత్, అభిలాష్, అఖిల్, కళ్యాణ్, పెద్ద సంఖ్యలో స్థానిక యువకులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ అసెంబ్లీ బిఎస్‌పి ఇన్చార్జిగా డాక్టర్ అంబాల ప్రభాకర్

**సూర్య, జమ్మికుంట**



బహుజన సమాజ్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం హుజురాబాద్ లో సోమవారం ఏర్పాటు చేయగా జమ్మికుంట ప్రాంతానికి చెందిన డాక్టర్ అంబాల ప్రభాకర్ ను హుజురాబాద్ అసెంబ్లీ ఇన్చార్జిగా నియ మించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్ మాట్లాడుతూ హుజురాబాద్ సెగ్మెంట్లో బహుజన సమాజ్ పార్టీని బలోపేతం చేయాలని సూచించారు.ఈ నియామకం సోమవారం నుండి అమలులోకి వస్తుందని తెలిపారు.నూతనంగా నియామితులైన డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు)కు బి ఎస్ పి జోనల్ ఇంచార్జి దొడ్డే సమ్మయ్య, సీనియర్ నాయకులు దొడ్డే శ్రీనివాస్, మారపల్లి మొగిలయ్య, వేల్పుల మల్లేష్, పల్లె ప్రశాంత్ గౌడ్, కప్పల రవికుమార్ నియోజకవర్గ అధ్యక్షులు మంద సమ్మయ్య, గిన్నారపు మహేందర్, ఉపాధ్యక్షులు పి. శ్రీనివాస్ ఈదునూరి రమేష్, రాచపల్లి రమేష్, దాసరపు మహేందర్ కోరె రంజిత్, బత్తిని సాగర్ మారముల్ల సదయ్య, కండె తిరుపతి , మామిండ్ల మల్లయ్య, బీఎస్పీ సోషల్ మీడియా ఇన్చార్జ్ మంద జగన్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## వడ్డెర సంఘం భవనానికి శంకుస్థాపన...

**- గ్రామాభివృద్ధికి నూతన భవనం దోహదం**

**- సర్పంచ్ మాచెట్టి లక్ష్మణ్**

**సూర్య, ముస్తాబాద్**



ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలో వడ్డెర సంఘ భవన నిర్మా ణానికి సోమవారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి గ్రామ సర్పంచ్ మాచెట్టి లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థా పన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,వడ్డెర సంఘానికి ప్రత్యేక భవనం నిర్మించడం ఎంతో సంతోషకరమని, ఇది సంఘ కార్యకలా పాలకు కేంద్రంగా మారి సభ్యుల ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.గ్రామ అభివృద్ధికి ప్రతి వర్గం ముందుకు రావా లని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు

**సూర్య, గంగాధర**



గంగాధర మండలం బూర్గు పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏలేటి మల్లికార్జున్ తెలిపారు. రాష్ట్రీ య బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వశీ వారి ఆధ్వర్యం లోని వైద్య బృందం వారిచే విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్,డాక్టర్ ప్రతిభ, పిఎంఓ ఇ. సురేష్, ఫార్మసీ ఆఫీసర్ కె.రాజశేఖర్, ఏఎన్ఎం స్వప్న,పాఠశాల ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ బడ్జెట్
# మైనార్టీలకు మోసం చేసింది

**సూర్య, కోరుట్ల టౌన్**


తెలంగాణ ముస్లిం మైనార్టీలను కాంగ్రెస్ ప్రభుత్వం అంకెల గారడీతో నమ్మించి వంచించిందని. 'ముస్లిం డిక్లరేషన్' హామీలను ఈ బడ్జెట్‌లో తుంగలో తొక్కారు అని కోరుట్ల బి.ఆర్.ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు అన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆర్ టీ ఎఫ్ కోసం ?300 కోట్లు ఉంటే, ఈ బడ్జెట్‌లో దాన్ని 100 కోట్లకు తగ్గించారు. 200 కోట్లు 66 శాతంకోత విధించి ముస్లిం విద్యార్థుల చదువులను ఆపాలని చూస్తున్నారు ధ్వజమెత్తారు అలాగే ముస్లిం మహిళలకు షాదీ ముబారక్ కింద '1 తులం బంగారం' ఇస్తామన్న హామీకి బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. ఇది పేద ముస్లిం ఆడబిడ్డలను మోసం చేయడం కాదా? అని ప్రశ్నించారు.



అలాగే బీఆర్ఎస్ హయాంలో నియోజకవర్గానికి 4,000 కిట్స్ ఇస్తే, కాంగ్రెస్ దాన్ని 1,200 కిట్లను తగ్గించింది. 70 శాతంపేద కుటుంబాలకు పండుగ కానుక దూరం చేశారని ప్రశ్నించారు. స్వయం ఉపాధి కింద లక్షా 20 వేల మంది యువత లోన్ల కోసం అప్లై చేసుకుంటే, ఒక్కరికైనా సబ్సిడీ ఇచ్చారా? మైనార్టీ బంధు, కుట్టు మిషన్ల పంపిణీ పథకాలను ఎందుకు అటకెక్కించారు? అని అన్నారు.. అలాగే గురుకులాల TMREIS ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కార్పొరేట్ స్థాయిలో ఉన్న మైనారిటీ స్కూళ్లకు నిధులు ఆపేసి, మెస్ బిల్లులు పెండింగ్‌లో పెట్టి విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారు అని అన్నారు. గతంలో 204 మైనార్టీ గురుకుల స్కూలు బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ఒక స్కూలు అయిన నిర్మాణం చేశారా అని ప్రశ్నించారు. కనీసం ఉన్న స్కూల్లో కూడా నిధులు కేటాయించడం లేదని తెలిపారు.. ఈ విధంగా మైనార్టీలను కాకుండా సంపన్న వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు.ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ పార్టీ మైనార్టీ పట్టణ అధ్యక్షులు సయ్యద్ ఫహీం, 15వ వార్డు కౌన్సిలర్ బాబా, 19వ వార్డు కౌన్సిలర్ ఎండి.మోసిన్, 32వ వార్డు కౌన్సిలర్ వసీం, నాయకులు ఎండి.సనావోద్దీన్, అస్లాం ఖురేషి, వసిక్ రెహ్మాన్, ఆబిద్ ఖాన్, ఇమ్రాన్, అజ్మత్, తైసీర్, నద్దు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి మండల ఆర్ఎంపి & పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం

**సూర్య, మెట్‌పల్లి రూరల్**



మెట్ పల్లి మండల ఆర్ఎంపి అండ్ పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా బండి శంకర్, ప్రధాన కార్యదర్శిగా సామర్ల గంగాధర్ కోశాధికారిగా కోల్ రాజా గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ ఎన్నికలు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగాయి.నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి రూలర్ ఆర్ఎంపి పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానం చేసి అభినందించారు. తమను ఏకగ్రీవంగా ఎన్నికకు సహకరించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కుసుమ శంకర్,జిల్లా ప్రధాన కార్యదర్శి కంది చంద్రశేఖర్ రావు,జిల్లా గౌరవ అధ్యక్షులు గాజంగి రాజమల్లయ్య,జిల్లా అధికార ప్రతినిధి బత్తుల అశోక్,జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ సంద శ్రీపతి జోనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బ్యాగరి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల మున్సిపల్ చైర్‌పర్సన్‌ని సన్మానించిన యూత్ కాంగ్రెస్ నాయకులు

**సూర్య, కోరుట్ల టౌన్**



పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్‌గా జువ్వాడి సోదరుల ఆశీస్సులతో బాధ్యతలు చేపట్టిన తిరుమల వసంత గంగాధర్ లను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ సోషల్ మీడియా టీం మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాలు,పూలమాలలతో సన్మానం చేసి, స్వీట్లు పంచారు. కోరుట్ల పట్ట ణంలో కాంగ్రెస్ పార్టీకి మంచి మెజారిటీతో సీట్లు కట్టబెట్టిన కోరుట్ల ప్రజానీకానికి ధన్యవాదాలు తెలపడం జరిగింది. ప్రజా ప్రభుత్వం మద్దతుతో జువ్వాడి సోదరుల నాయకత్వంలో కోరుట్ల మున్సిపల్ చైర్మన్ మరియు నూతన పాలక వర్గం ఆధ్వర్యంలో కోరుట్ల అన్ని రంగాల్లో సర్వతోముఖాభి వృద్ధి జరగడం ఖాయం అని ధీమా వ్యక్తం చేయడం జరిగింది.ఈ కార్యక్ర మంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జి ఎడ్ల నవీన్, యూత్ కాంగ్రెస్ నాయకులు ముహమ్మద్ నసీర్ వెంకటాపూర్, మెట్‌పల్లి మండల కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మిట్టపల్లి భూమేష్,మల్లాపూర్ మండల ఉప సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి బానావత్ శ్రీనివాస్ నాయక్, చిలువేరి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలి

**సూర్య, ఎండపల్లి**



ఎండపల్లి మండలంలోని పడకల్ గ్రామంలోని పాఠశాలలో సోమవారం ప్రీ ప్రైమరీ తరగతి గదిని గ్రామసర్పంచ్ బెద్దల ప్రవీణ్ విద్యాధికారి సముద్రాల హరికృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బెద్దల ప్రవీణ్ మాట్లాడుతూ విద్యాశాఖ అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రీ ప్రైమరీ విద్యను గ్రామ ప్రజలంతా సద్వినియోగం చేసుకొని మన ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని కోరారు. మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు తరగతి గది ఆకర్షణీయంగా, చూసి నేర్చుకునే విధంగా ఆహ్లాదకరంగా ఉందని, అదేవిధంగా విద్యార్థులకు కావలసిన ఆట సామాగ్రి మొదలైనవి ప్రభుత్వం పంపిణీ చేసి పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేస్తున్న తరుణంలో గ్రామస్తులంతా మన ప్రభుత్వ పాఠశాలలో ఉన్న వసతులను ఉపయోగించుకోవాలని,నిష్ణాతులైన ఉపాధ్యాయుల దగ్గర విద్యాభ్యాసం కొనసాగించాలని ఈ సందర్భంగా గ్రామస్తులందరూ గ్రామంలోని పాఠశాల వయస్సు పిల్లలందరినీ మన ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలనీ గ్రామస్తులను కోరటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ రవికుమార్,ఉపాధ్యాయులు మామిడి.సంతోష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ జయ,ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ తిరుమల,విద్యార్థుల తల్లిదండ్రులు,ఫీల్డ్ అసిస్టెంట్ అశోక్ పాల్గొన్నారు.

## ఎలిగేడు మండలంలో బీజేపీ నాయకుల అరెస్ట్

**- చలో అసెంబ్లీకి వెళ్తుండగా పోలీసుల చర్య**

**సూర్య - ఎలిగేడు**



బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నిర్వహించనున్న "చలో అసెంబ్లీ" కార్యక్రమానికి హాజరయ్యేందుకు హైదరాబాద్‌కు బయలుదేరిన ఎలిగేడు మండలంలోని బీజేపీ నాయకులను పోలీసులు సోమవారం అక్రమంగా అరెస్టు చేశారు.బీజేపీ జిల్లా కార్యదర్శి గర్రెపల్లి నారాయణ స్వామి, మండల అధ్యక్షుడు గాదె రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు హైదరాబాద్‌కు వెళ్లేందుకు సిద్ధమవుతుండగా, ఎలిగేడు పోలీసులు వారిని అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను, రైతులను, యువతను, మహిళలను మోసం చేసిందని ఆరోపించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అరెస్టు అయిన వారిలో గర్రెపల్లి నారాయణ స్వామి, గాదె రంజిత్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు మల్లారపు అంజయ్య, అడ్డగుంట తిరుపతి, కీర్తి లింగమూర్తి, రాయపాక మనోహర్, కోడూరి శ్రీనివాస్, అమరగోని గంగయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ వాతావరణ దినోత్సవం వేడుకలు

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని అల్లీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ జల,వాతావరణ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్ మాట్లాడుతూ నీటి సంరక్షణ,వాతావరణ మార్పుల గూర్చి విద్యార్థులకు అవగాహన కల్పించారు. వేసవి కాలం దృష్ట్యా ప్రతి నీటి చుక్కను జాగ్రత్తగా వాడుకోవాలని, భూగర్భ జల మట్టాలను పెంచేందుకు ఇంకుడు గుంతల ప్రాధాన్యతను వివరించారు.వాతావరణ రక్షణ గురించి జీవశాస్త్ర ఉపాధ్యాయులు బొమ్మ కంటి రవికుమార్ మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితులు, గ్లోబల్ వార్మింగ్ వల్ల కలిగే నష్టాలను వివరించారు. మొక్కలు నాటడం ద్వారానే పర్యావరణ సమతుల్యత సాధ్యమని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు చిన్నతనం నుండే పర్యావరణం పట్ల బాధ్యతగా ఉండాలని, నీటిని వృథా చేయకుండా ఇతరులకు ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నేషనల్ గ్రీన్ కోర్ సభ్యులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు వసంతరావు, రాజశేఖర్,మహేష్, ఆనంద్,రాజన్న,రజిత, మల్లారెడ్డి, శంకరయ్య,కృష్ణ ప్రసాద్,జీవన్ రెడ్డిలు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు!

**- ప్రజా సంక్షేమం కోసం పోరాటం కొనసాగిస్తాం**

**- బీజేపీ మండల అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ**

**సూర్య, కోనరావుపేట**

అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని బీజేపీ మండల అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ అన్నారు. ప్రజల సమస్యలపై గళమెత్తే వారిని లక్ష్యంగా చేసుకుని కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు.ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ..రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినా అణచివేత ధోరణి మారలేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించాల్సిన ప్రభుత్వం, వాటిపై ప్రశ్నించే నాయకులపై చర్యలకు దిగడం సరికాదన్నారు.ప్రజల సమస్యలను ఎత్తిచూపడం ప్రతిపక్ష పార్టీల బాధ్యతని, ఆ బాధ్యత నిర్వర్తిస్తుంటే అక్రమ అరెస్టులకు పాల్పడటం ప్రభుత్వాల వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఉద్యమాలను అణిచివేయాలనే ప్రయత్నాలు ఎప్పటికీ ఫలించవని స్పష్టం చేశారు.ప్రజల కోసం పోరాటం కొనసాగుతుందని, అణచివేత విధానాలు మానుకుని ప్రజా సంక్షేమంపై దృష్టి సారించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు గొట్టె రామచంద్రం, ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్,మాజీ సర్పంచ్ తిరుపతి గౌడ్, సీనియర్ నాయకులు వెలిశాల రవీందర్, చల్ల జితేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా సురభి నవీన్ జన్మ దినోత్సవ వేడుకలు

**సూర్య, కోరుట్ల టౌన్**



బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ జన్మదినోత్సవం సందర్భంగా బిజెపి, బిజెవైఎం, నాయకులు, కార్యకర్తలు,అభిమానులు సురభి నవీన్ కుమార్ నివాసంలో కేక్ కట్ చేసి, అనంతరం కోరుట్ల పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి గాంధీ రోడ్ లో గల శ్రీ నగరేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి,అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేసి అనంతరం మల్లాపూర్ మండలం సాతారం వద్దగల నివేదిత వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు.

## భగత్ సింగ్‌కు"భారతరత్న"ఇవ్వాలి

**- సీపీఎం మండల కార్యదర్శి మాతంగి శంకర్**

**సూర్య, తిమ్మాపూర్**



భారత స్వాతంత్ర్య సమర యోధులు భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి సందర్భంగా తిమ్మాపూర్ మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి మాతంగి శంకర్ మాట్లాడుతూ.. 23 ఏళ్లకే దేశం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్‌కు 'భారతరత్న' ఇవ్వాలని డిమాండ్ చేశారు.సామ్రాజ్యవాద శక్తులకు వ్యతిరేకంగా యువత పోరాడాలని, అమరవీరుల జీవిత చరిత్రలను చదివి స్ఫూర్తి పొందాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిట్టల కుమార్, మీస సంపత్, దుండే హన్మంతు, కోతి నాగరాజు, గడ్డి రాజయ్య, అడిచర్ల వెంకటేష్, సాయిళ్ళ నర్సయ్య, సాయిళ్ళ కొమురయ్య పాల్గొన్నారు.



నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
మంగళవారం 24 మార్చి 2026 7

# ఈ-నామ్ 2.0 అమలుకు రైతులు సహకరించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఈ-నామ్ 2.0 అమలుకు రైతులు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఈ-నామ్ 2.0 అమలుపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైతులకు పారదర్శకమైన పోటీ ధరలు అందించడానికి ఈ-నామ్ వ్యవస్థ అమలు చేస్తున్నామని, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీలో కూడా ఈ-నామ్ ప్లాట్‌ఫారం ద్వారా వివిధ వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు అమ్మకాలు జరుగుతున్నాయని



అన్నారు. ప్రస్తుతం ఈ-నామ్ 1.0 నుంచి 2.0 కి మార్పిడి జరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని అన్నారు. ఈ-నామ్ 2.0 అమలు తప్పనిసరి అని, ఈ కొత్త వ్యవస్థ ద్వారా రైతులకు మరింత పారదర్శకంగా మెరుగైన పోటీ ధరలు లభిస్తాయని అన్నారు.

రైతులు తమ పంటను మార్కెట్ యార్డుకు తీసుకురావడానికి ముందు తమ పూర్తి వివరాలు నమోదు చేసుకోవడం ద్వారా ఎల్.ఓ.టి ఐడి పొందాలని సూచించారు. అలాగే కమిషన్ ఏజెంట్, ట్రేడర్లు కూడా ఈ-నామ్ 2.0 మార్పిడి సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, మార్కెట్ కమిటీ సిబ్బంది, ట్రేడర్లు,కమిషన్ ఏజెంట్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి పట్టణంలోని శాంతినగర్‌లో షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 95వ వర్ధంతి నిర్వహించారు. అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సభకు ఏఐఎఫ్‌టీయూ జిల్లా నాయకుడు బుద్ధుల రమేష్ అధ్యక్షత వహించగా నాయకులు మాట్లాడుతూ, అమెరికా అధర్మ యుద్ధాల వల్ల ఆర్థిక సంక్షోభం పెరిగి ధరలు పెరగడంతో సామాన్య ప్రజల జీవనం కష్టమైందన్నారు. చమురు కొరత కారణంగా చిన్న పరిశ్రమలు మూతపడుతున్నాయని, కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా ఆంక్షలను భారత ప్రభుత్వం అమలు చేయకూడదని, ఇరాన్‌కు సంఘీభావం ప్రకటించాలని డిమాండ్ చేశారు. భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను బలపరచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్టీయు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి.రత్నకుమార్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి కొమురయ్య, కే. రాజు, కోరేపు మల్లేష్, బుద్ధుల రమేష్, ప్రవీణ్, సురేష్, ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెల్తూరు సదానందం తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులు సకాలంలో పూర్తి చేయాలి

**- అడిషనల్ డి ఆర్ డి ఓ ప్రవీణ్ కుమార్**

**సూర్య - పెద్దపల్లి రూరల్**



30 శాతంలో వర్క్ కాంప్లెక్షన్, లేబర్ ఇంప్రూవ్ చేయాలని, టాంకర్ పేమెంట్స్, పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేయాలని అడిషనల్ డిఆర్డిఓ ప్రవీణ్ కుమార్ అన్నారు. మండలంలోని రాగినేడు గ్రామ పంచాయతీని ఎంపీడీఓ శ్రీనివాస్‌తో అడిషనల్ డిఆర్‌డిఓ సందర్శించారు. ఈ సందర్భంగా మెటీరియల్ వర్క్స్ సంబంధించి క్యాటిల్ షెడ్ మరియు గ్రావెల్ రోడ్ల సంబంధించిన పనులు విజిట్ చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులు, ఇన్చార్జ్ ఎంపిఓ రవీందర్, ఏపిఓ రమేష్ బాబు ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. వాటర్ సమస్యలపై ఆర్ డబ్ల్యు ఎస్‌డిఈ సతీష్‌తో మంచి నీటి సరఫరా, సమస్యలపై ఆరా తీశారు. హౌసింగ్ ఏఈతో ఇందిరమ్మ ఇల్లు ప్రోగెస్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెఈ రాజయ్య, టెక్నికల్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## 25న శ్రీ ఆదివరాహ స్వామి హుండీ లెక్కింపు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలంలోని శ్రీ ఆదివరాహ స్వామి దేవాలయం హుండీ ఈ నెల 25వ తేదీన (బుధవారం) లెక్కింపు నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఈవో కొనస కాంత రెడ్డి, ప్రధాన అర్చకులు కలకుంట్ల వరప్రసాద చార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకమారు ఈ హుండీ లెక్కింపు జరుగుతుందని దీనిలో భాగంగా ఇటీవల ఉగాది ఉత్సవాల ఆదాయం మొత్తం లెక్కింపు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ లెక్కింపులో కమాన్ పూర్ ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు పోలీసు శాఖ రెవెన్యూ శాఖ వారు హాజరు కావాలని కోరారు.

## నరేగా పనులు మార్చి 28 నాటికి పూర్తి చేయాలి

**- కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి జిల్లాలో నరేగా ద్వారా చేపట్టిన సిసి రోడ్లు, ఇతర అభివృద్ధి పనులను మార్చి 28 నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ... రూ.25.77 కోట్లతో చేపట్టిన 398 పనులను గడువులోగా పూర్తి చేసి, నెలాఖరు లోపు రూ.14 కోట్ల బిల్లులు చెల్లించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, పంచాయతీ రాజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలి కుంటు వ్యాధికి టీకా

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని నిట్టూరు గ్రామంలో మండల పశువైద్యాధికారి అఖిల్ రాజ్ పాడి ఆవులకు, గేదెలకు ఉచితంగా గాలి కుంటు వ్యాధి నివారణకు ఉచితంగా టీకా వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాలి కుంటు వ్యాధి నివారణకు టీకా వేయించడం వలన పశువులు ఈ వ్యాధి బారిన పడకుండా దోహద పడుతుందని తెలిపారు. 400ల పశువులకు టీకా వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాల మిత్రలు శ్రీనివాస్, మనోహర్, చంద్రయ్య, శ్రీనివాస్, లక్ష్మయ్యలు ఉన్నారు.

## అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పలు కార్యాలయాలను కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆకస్మిక తనిఖీ చేశారు. అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు. కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఫైళ్లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ప్రజలను ఎక్కువసేపు వేచి ఉండనివ్వకుండా, వారి సమస్యలను మానవతా దృక్పథంతో పరిష్కరించాలని తెలిపారు. నిరుపయోగ సామాగ్రిని తొలగించాలని సూచించారు. ఈ తనిఖీలో పరిపాలన అధికారి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్‌పై ఫిర్యాదు...

**సూర్య - పెద్దపల్లి రూరల్**

మండలంలోని సబ్బితం గ్రామంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్‌పై సోమవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళీశిదినికి ఫిర్యాదు చేశారు. గ్రామంలో ఉపాధి హామీ పథకంలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని,పనిచేయని వారికి హాజరు వేస్తూ సగం కూలీల సొమ్మును తీసుకుంటున్నట్లు ఆరోపిస్తూ అదే గ్రామానికి చెందిన గుమ్మడి మారుతి ఫిర్యాదు చేశారు. ఆయన వెంట శ్రీరాముల సాయి తదితరులు ఉన్నారు.

## హైదరాబాద్ అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో బీజేపీ నేతల అరెస్ట్

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**



బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు హైదరాబాద్‌లో నిర్వహించనున్న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లనున్నారని ముందస్తు సమాచారంతో గోదావరిఖని 2 టౌన్ పోలీసులు సోమవారం తెల్లవారుజామున పలువురు బీజేపీ నేతలను అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారిలో బీజేపీ జిల్లా మాజీ కార్యదర్శి మూకిరి రాజు, మండల అధ్యక్షుడు ఆకుల శశికుమార్ ఉన్నారు. వీరికి సంఘీభావంగా బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఆకుల కుమార్ గౌడ్, జిల్లా నాయకులు లింగం నాయక్, యువ మోర్చా మండల అధ్యక్షుడు బలవేని అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చి మొక్కలు తొలగింపు

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని సబ్బితం నుండి గట్టు సింగారం దారి పోచమ్మ గుడి వరకు సర్పంచ్ నూనె సరోజన రమేశ్ తన సొంత ఖర్చులతో పిచ్చి మొక్కలు తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పొలాలకు వెళ్ళే రైతులకు పిచ్చి మొక్కల వలన ఇబ్బందులు అవుతున్నాయని తమ దృష్టి తీసుకు రాగ సోమవారం తొలగించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇండ్ల మహేందర్, పాలక వర్గం, ప్రజలు వున్నారు.

## నగర మేయర్‌కు సింగరేణి వైద్యాధికారుల అభినందనలు

**సూర్య-గోదావరిఖని**



సింగరేణి సంస్థకు చెందిన వైద్యాధికారుల బృందం సోమవారం రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామిని కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సింగరేణి అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ బాల కోటయ్య, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ కుమార్, రెనే హాస్పిటల్ అధినేత డాక్టర్ బంగారి స్వామి తదితరులు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మేయర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మేయర్‌కు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మేయర్ మహంకాళి స్వామి వైద్యాధికారుల బృందానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, నగర అభివృద్ధి, ప్రజా ఆరోగ్య సేవల మెరుగుదలకు కలిసి పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

## మంథని మున్సిపాలిటీ అభివృద్ధికి 55.09 కోట్ల బడ్జెట్‌కు ఆమోదం

**సూర్య మంథని**



మంథని పట్టణాభివృద్ధికి మునిసిపల్ కార్యవర్గం 55.09 కోట్ల బడ్జెట్‌ను ఆమోదించారు. మంథని మునిసిపల్ కార్యాలయములో చైర్ పర్సన్ ఒడ్నాల శ్రీనివాస్ అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సభ్యులతో కమిషనర్ ఎన్.మనోహర్ సోమవారం బడ్జెట్ సమావేశాన్ని నిర్వహించి, 2026-27 ఆర్థిక సంవత్సరానకు అవసరమగు, అంచనా రూ. 55.09 కోట్ల బడ్జెట్ అంశాలు కౌన్సిల్ సభ్యులతో చర్చించి, ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలక వర్గ సభ్యులు పాల్గొన్నారు.

# రైతన్నల కష్టం... దళారులకు లాభం

**సూర్య రాయికల్**

జగిత్యాల జిల్లాలో రాయికల్,మల్లాపూర్,మేడిపల్లి, ఇబ్రహీంపట్నం,మెట్ పల్లి,కోరుట్ల,కథలాపూర్, సారంగాపూర్,ధర్మపురి,గొల్లపల్లి మండలాల్లో ఈ ఏడాది ఎక్కువ మోతాదులో రైతులు మొక్కజొన్న పంటను సాగు చేశారు.పంట చేతికొచ్చి రైతులు మొక్క జొన్నను కల్లాల్లో ఆరబోసి విక్రయించేందుకు సిద్ధంగా ఉన్నారు.మరి కొంత మంది రైతులు స్థలం కొరత ఉండడం, అకాల వర్షాలు పడుతాయోనని భయందోళన చెంది, కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో తక్కువ ధరకే దళారులకు రైతులు విక్రయిస్తున్నారు.అన్నదాతల అవసరాన్ని ఆసరా చేసుకుని దళారులు క్వింటాల్ మొక్క జొన్న ధాన్యం కు 1600 నుండి 1700మాత్రమే



చెల్లిస్తూ అందినకాడికి దోచుకుంటున్నారు. ఇదేమిటని అడిగే నాధుడే కరువయ్యారని రైతులు వాపోతున్నారు. జిల్లావ్యాప్తంగా వేల ఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగు చేసిన రైతులు కొనుగోలు కేంద్రాల ఏర్పాటు కోసం, ధాన్యం విక్రయించేందుకు మద్దతు ధర పొందేందుకు వేచి చూస్తున్నా,అధికారులు మాత్రం చరణం లేదు.

**-ప్రభుత్వం ఆదేశించిన... అమలులో జాప్యం**

రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 20 నుండి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, రైతులకు మద్దతు ధర 2400 అందిస్తూ,ధాన్యం కొనుగోలు చేపట్టాలని మార్క్ ఫెడ్,వ్యవసాయ అధికారులకు సూచించినప్పటికీ,అధికారులు మాత్రం ప్రభుత్వ ఆలోచనలు అమలు చేయడంలో జాప్యం చేయడంపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అధికారుల జాప్యం వల్ల రైతులు దళారుల చేతుల్లో తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని లేనియెడల రైతుల ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరిస్తున్నారు.

## ప్రభుత్వం వెంటనే కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**- ఏలేటి జలంధర్ రెడ్డి(యూత్ కాంగ్రెస్ రాయికల్ మండల అధ్యక్షులు)**



ప్రభుత్వం మార్క్ ఫెడ్ అధికారులపై ఒత్తిడి తెచ్చి వెంటనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు మండలాల్లో ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలి.ప్రభుత్వం రైతులకు అందించే మద్దతు ధరను పొందేలా చర్యలు తీసుకోవాలి.అకాల వర్షాల వల్ల ఇప్పటికే ఇబ్బందులు పడ్డాము.కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో అవస్థలు పడుతున్నాం.ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర అందివ్వాలి.

## అసలే పంట దిగుబడి తక్కువ..ఆపై దళారుల మోసం

**- కోమటిరెడ్డి కృష్ణారెడ్డి(గంగ గౌరీశ్వర దేవస్థానం మాజీ చైర్మన్.వి.వి.రావుపేట)**



ప్రకృతి వైపరీత్యాల వల్ల అసలే పంట దిగుబడి తక్కువ రాగ,ఆపై దళారులు రైతులను నట్టేట ముంచేలా తక్కువ ధర చెల్లిస్తూ,రైతులను మోసం చేస్తున్నారు. ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వల్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో, రైతులు ధాన్యాన్ని నిల్వ చేసేందుకు స్థలాలు లేకపోవడంతో దళారులను ఆశ్రయించి మోసపోతున్నారు.ప్రభుత్వం,జిల్లా మంత్రులు అధికారులు స్పందించి వెంటనే మండలాల వారీగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి,రైతులకు మద్దతు ధర అందివ్వాలి.లేనియెడల రైతులంతా కలిసి ఆందోళన చేపడుతాము.

# కొండగట్టు శ్రీ చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలకు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలి

(మొదటి పేజి తరువాయి)

ఏర్పాట్లు చేయాలని, మాల ధారణ తీసివేత, కేశ ఖండన, కోనేరు ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా కేశ ఖండన కేంద్రాలు, షవర్లు ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

**- సీసీ కెమెరాలు, వైద్య సేవలు**

భద్రత కోసం 64 సీసీ కెమెరాలను ఏర్పాట్లు, అత్యవసర వైద్య సేవల కోసం మెడికల్ క్యాంపులు, అంబులెన్సులు సిద్ధంగా ఉంచాలని తెలిపారు.

**- పారిశుద్ధ్యం, అగ్నిమాపక చర్యలు**

ఉత్సవాల సమయంలో పరిశుభ్రతను కాపాడేందుకు అవసరం మేరకు పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని తెలిపారు. కోనేరులోని నీటిని శుభ్రపరచాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల కోసం అగ్నిమాపక వాహనాలను సిద్ధంగా ఉంచుతున్నట్లు పేర్కొన్నారు.

**- భక్తుల భద్రతకు ప్రత్యేక చర్యలు**

రాత్రివేళల్లో నడిచి వచ్చే భక్తులకు రేడియం స్టిక్కర్లు పంపిణీ చేయాలని, పోలీస్ కంట్రోల్ రూమ్, మీడియా సెంటర్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

**- పరిపాలనా బాధ్యతలు**

పారిశుధ్య పనులను జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో నిర్వహిస్తారని, కార్యక్రమాల సమన్వ య బాధ్యతలను జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి చూడాలని భక్తులకు ప్రసాదం అందించేందుకు తగిన సంఖ్యలో కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆలయ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జగిత్యాల స్థానిక సంస్థల అద´నపు కలెక్టర్ బి. రాజ గౌడ్, ఆర్డీవో పి. మధు సూ ధన్, ఆలయ ఈ.ఓ అంజనా రెడ్డి, వివిధ స్థాయిల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్కారు దారిని మింగేస్తున్న అక్రమార్కులు

**- తహసీల్దార్‌కు సర్పంచ్ ఫిర్యాదు**

**సూర్య, తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో ప్రభుత్వ దారి (నక్షత్రోవ) ఆక్రమణకు గురికావడంపై గ్రామ సర్పంచ్ మల్లెత్తుల స్వరూప తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సోమవారం ఆమె గ్రామ రైతులతో కలిసి తిమ్మాపూర్ తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.రేణికుంట గ్రామ పొలిమేర నుంచి గొల్లపల్లి స్మశాన వాటిక వరకు వెళ్లే ప్రధాన నక్షా దారిని కొందరు వ్యక్తులు అక్రమంగా కబ్జా చేశారని సర్పంచ్ వివరించారు.ఈ దారి ఆక్రమణకు గురికావడం వల్ల గ్రామస్తులు, ముఖ్యంగా రైతులు తమ పొలాలకు వెళ్లడానికి, అలాగే అంత్యక్రియల సమయంలో స్మశాన వాటికకు శవయాత్రలు తీసుకెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆమె పేర్కొన్నారు.రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి, క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి దారి ఆక్రమణలను గుర్తించాలి.ప్రభుత్వ రికార్డుల ప్రకారం ఉన్న దారిని కొలిచి, వెంటనే శాశ్వత ప్రాతిపదికన హద్దులు నాటాలి.ప్రభుత్వ భూములను, దారిని కబ్జా చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్ మామిడి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వేల్పుల మధు యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెన్నం సుధాకర్ రెడ్డి, నీలం ఆదిరెడ్డి, కొమ్మెర మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మర్రి వెంకటస్వామి, కంది రవీందర్ రెడ్డి, గరిగె శారదలు సిపిఐ నుండి సస్పెండ్.

**- సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్.**

**సూర్య కరీంనగర్**

భారత కమ్యూనిస్టు పార్టీ.సిపిఐ.నుండి మర్రి వెంకటస్వామి,కంది రవీందర్ రెడ్డి,గరిగె శారద లను సస్పెండ్ చేస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తెలిపారు. సోమవారం కరీంనగర్ లోని సిపిఐ కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్ లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టేకుమల్ల సమ్మయ్య అధ్యక్షతన కార్యవర్గ,కౌన్సిల్ సమావేశం జరిగిందని, సమావేశంలో జిల్లాలో పార్టీ నిర్మాణం ప్రజాసంఘాల నిర్మాణంపై సుదీర్ఘంగా చర్చించడం జరిగిందని,పార్టీ వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ,పార్టీ నాయకుల మధ్య విభేదాలు సృష్టిస్తూ నిర్మాణాన్ని దెబ్బతీస్తున్నందున మర్రి వెంకటస్వామిని,పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించి,నిర్ణయాలను అతిక్రమించినందున కంది రవీందర్ రెడ్డి, గరిగె శారద లను పార్టీ నుండి సస్పెండ్ చేయాలని జిల్లా కార్యవర్గ,కౌన్సిల్ సమావేశంలో సభ్యులందరి ఏకగ్రీవ తీర్మానం మేరకు ముగ్గురిని పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తెలిపారు.ఇక నుండి సిపిఐ పార్టీ కి మర్రి వెంకటస్వామి కి,కంది రవీందర్ రెడ్డి కి, గరిగె శారద కు ఎలాంటి సంబంధం లేదని,ఎక్కడైనా పార్టీ పేరు చెప్పి కార్యక్రమాలు చేసినట్లు పార్టీ దృష్టికి వస్తె వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సమావేశం తీర్మానం చేసినట్లు శ్రీనివాస్ తెలిపారు.

## జాతర ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

(మొదటి పేజి తరువాయి)

అధికారుల ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, అశ్విని, ఏ.సి.పి మాధవి, ఆర్డీవో రమేష్ బాబు, దేవస్థాన రేనోవేషన్ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు, ఆలయ కార్యనిర్వాహణాధికారి కందుల సుధాకర్, సర్పంచ్ దార సురేష్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హోటళ్లు, టిఫిన్ సెంటర్లపై అధికారుల దాడులు

(మొదటి పేజి తరువాయి)

సెంటర్ల పై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు హోటళ్లలో, టిఫిన్ సెంటర్లలో పలువురు నిబంధనలకు విరుద్ధంగా వాణిజ్య సిలిండర్లకు బదులుగా అక్రమంగా డొమెస్టిక్ వంట గ్యాస్ సిలిండర్లను వాడుతున్నట్లు కనపడడంతో 22 సిలిండర్ లను సీజ్ చేశారు. వాణిజ్య కేంద్రాలలో డొమెస్టిక్ ఎల్.పి.జి గ్యాస్ సిలిండర్ ను వాడుతున్నందున వాటిని సీజ్ చేసి ఎల్.పి.జి గోడౌన్ వారికి సేఫ్ కస్టడీ నిమిత్తం అప్పగించి వాడకము దారుల పైన 6ఏ కేసులు నమోదు చేసినట్లు వారు తెలిపారు. వాణిజ్య కేంద్రాలు ఎవరు కూడా డొమెస్టిక్ సిలిండర్లు వాడొద్దని, వారు కమర్షియల్ గ్యాస్ మాత్రమే వాడాలని వారు సూచించారు. ఈ దాడులలో కరీంనగర్, గంగాధర, సివిల్ సప్లై డిప్యూటి తహశీల్దార్లు సురేందర్, ఉష, హుజురా బాద్, కరీంనగర్, తిమ్మాపూర్ సివిల్ సప్లై ఇన్స్పెక్టర్లు ఇల్లందుల వినోద్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, అన్వర్, ఉద్యోగి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# పదో తరగతి పరీక్షా కేంద్రాలు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ సప్తగిరి కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, తిరుమల నగర్ లోని మైనార్టీ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సోమవారం నిర్వహిస్తున్న ఇంగ్లీష్ పరీక్షల సరళిని పరిశీలించారు. విధులు నిర్వర్తిస్తున్న అధికారులు సిబ్బందితో మాట్లాడారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన తాగునీరు, ప్రథమ చికిత్స, మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. తరగతి గదిలో తగిన వెంటిలేషన్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడా ఎలాంటి చిన్న తప్పిదానికి అవకాశం ఇవ్వకుండా విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణం లో పరీక్షలు రాసేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ అంతరాయం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హౌసింగ్ బోర్డు కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(కుమర్వాడి), సుభాష్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే తనిఖీ చేశారు. విధులు నిర్వర్తిస్తున్న అధికారులకు తగిన సూచనలు చేశారు. పదవ తరగతి పరీక్షలు పక్కాగా నిర్వహించాలని, ఎక్కడా తప్పులు జరగకుండా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు.పరీక్షా కేంద్రాల్లో వసతులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.

## యుద్ధాల నియంత్రణకు అంతర్జాతీయ చర్చలు అవసరం

**- చాడ వెంకటరెడ్డి**

**సూర్య కరీంనగర్**




ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలు, బాంబుల దాడులను అరికట్టేందుకు అంతర్జాతీయ స్థాయిలో చర్చలు జరగాలని, ఐక్యరాజ్య సమితి తక్షణ చర్యలు తీసుకోవాలని సిపిఐ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి అన్నారు. బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో జరిగిన సిపిఐ జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడారు.ఇరాన్‌పై జరుగుతున్న దాడులతో చమురు, గ్యాస్ కొరత పెరిగి ప్రజలపై భారం పడుతోందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ కొరతను నివారించాలని, ప్రధాని నరేంద్ర మోదీ చొరవ తీసుకో వాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ సహా నాయకులు పాల్గొన్నారు.

# భూముల కొనుగోలులో అప్రమత్తత తప్పనిసరి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

కొందరు దళారులు నకిలీ పత్రాలతో భూములు విక్రయించి కొనుగోలుదారులను ముప్పు తిప్పలు పెడుతున్న సంఘటనలు జరుగుతున్నాయి. అ భూమికి హక్కుదారు నేనే అంటూ మరొకరు రావడం,కొన్న వారు కోర్టులను ఆశ్రయించడంతో ఆర్థికంగా నష్ట పోవడమే కాకుండా అధికారుల చుట్టూ తిరుగడం మామూలై పోయింది. భూమి కొనుగోలులో తగిన జాగ్రత్త లు తీసుకుంటే ఇబ్బందులు ఉండవని అందుకు సూచనలను కొనుగోలు దారుల అప్రమత్తత కోసం సీనియర్ న్యాయవాది హరి అశోక్ కుమార్ ఇలా వివరించారు. స్థలం కొనుగోలు చేసే ముందు ఒరిజినల్, లింక్ డాక్యుమెంట్లు తప్పనిసరిగా కావాలని అడిగి తీసుకొని పరిశీలించుకోవాలి. భూమి నిషేధిత జాబితా లో ఉందా అనేది తహసీల్దార్ కార్యాలయంలో చూసుకోవాలి. ఆ భూమిపై అప్పటివరకు జరిగిన లావాదేవీలను కేవలం డాక్యుమెంట్ లో ఉన్న నెంబర్, రెవిన్యూ రికార్డ్ లో ఉన్న సర్వే నెంబర్ ఒకటేనా అనేది చూసుకో వాలి. అలాగే కొనుగోలు భూమి విస్తీర్ణం, హద్దులు, ప్లాట్ నెంబర్ సూచించే ఈసి పొంది దాని ద్వారా అ భూమి వివరాలు సరిచూసుకో వాలి. వారసుల నుంచి భూమి కొనుగోలు చేస్తే పట్టాదారు మరణ ధ్రువీకరణ పత్రం,వారసుల ధ్రువీకరణ పత్రం సరి చూసుకో వాలి. మీ సేవ, రిజిస్ట్రేషన్,



తహసీ ల్దార్ కార్యాల యాల నుంచి నకలు పత్రాలు తీసుకొని అమ్మకం దారు ఇచ్చిన ఒరిజినల్ పత్రాలతో సరి చూసుకోవాలి. ఆస్తిపై హక్కులు కల్గిన వారసుల ందరూ సమ్మతించి నట్లుగా నోట రీ అఫిడవిట్, అలాగే రిజిస్ట్రేషన్ డాక్యుమెం ట్ పై వారి సంతకాల ద్వారా నిర్ధారించుకోవా లి. పవర్ ఆఫ్ ఆటార్నీ అయితే చేసిన వ్యక్తి ని నిర్ధారించుకో వాలి. అతను జీవించి ఉన్నాడా? తెలిసికోవాలి. సర్వే చేయించి ఆ కొనుగోలు చేసిన భూమి /ప్లాట్ చుట్టు ప్రక్కల హద్దు రాళ్లు పాతించాలి.

## ఉగాది పురస్కారం అందుకున్న వేముల ఉమారాణి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణానికి చెందిన వ్యాపార వేత్త వేముల ఉమారాణి హైదరాబాద్ లో జరిగిన ఉగాది పద్మశాలి పురస్కారాల సభలో ఉగాది పురస్కారాన్ని అందుకు న్నారు.ఉగాది పద్మశాలి పురస్కా రాలు, హ్యాండ్లూమ్ టెక్స్ టైల్ ఎక్స్ పో రెండు రోజుల పాటు హైదరాబాద్ లోని కే బి ఆర్ కాన్వెన్షన్ ఎల్ బి నగర్ లో జరుగగా పద్మశాలి వ్యాపార్ నెట్ వర్క్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం, తెలంగాణ చేనేత ఐక్య వేదిక సంయుక్తంగా నిర్వహించిన ఈ బృహత్తర కార్యక్రమంలో రాపోలు వీర మోహన్ అధ్యక్షులు తెలంగాణ చేనేత ఐక్య వేదిక చేతుల మీదుగా ఈ అవార్డ్ ని అందుకున్నారు. ఈ సందర్భంగా సభా వేదికపై ప్రముఖులు వేముల ఉమారాణి ని సత్కరించి, శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపిక, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ చిన్న వయసులోనే జీవితంలో ఎన్నో కష్టాలు పడుతూ స్వయంకృషితో ఎదిగిన వేముల ఉమారాణి చేస్తున్న సేవలను గుర్తించి సమాజంలో ఒక ప్రత్యేకమైన స్థానం సంపాదించుకున్నారని, సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుతూ, కొత్త తరాలకు పరిచయం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, కళా, సాహిత్య, సామాజిక సేవా రంగాల్లో చేసిన కృషి విశేషమైశీదని కొనియాడారు.

## వారసంతను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**- సారంగాపూర్ ఎస్సై గీత**

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండలంలోని పెంబట్ల గ్రామంలో ప్రతి సోమవారం నిర్వహించే వారసంతను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ సారంగాపూర్ ఎస్సై పాకాల 2పేర్కొన్నారు. సోమవారం శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో ని గాంధీ విగ్రహం వద్ద స్థానిక సర్పంచ్ కోలపాక రాధ రాజు లతో కలిసి వారసంతను ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ సోమవారం నిర్వహించే వారసంతను చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. వ్యాపారస్తులకు ఇది ఒక మంచి అవకాశం అని, రైతులు పండించే తాజా కూరగాయలు, పండ్లు నాణ్యమైనాయి, ఇతర గృహ అవసరాల వస్తువులు,రైతులు ,వ్యాపారులకు తమ ఉత్పత్తులను అమ్ముకోవడానికి అనువైన వేదిక అని అన్నారు. ఇతర ప్రాంతాల్లో సంతలు నిర్వహించే వారు కూడా పెంబట్ల గ్రామానికి చెందిన సంతకు వచ్చి, వ్యాపారస్తులు వ్యాపారం చేసుకునే విధంగా గ్రామ పాలకవర్గం సదుపాయం కల్పిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బట్టపెల్లి సర్పంచ్ అశ్విని రమేష్, ఉప సర్పంచ్ మైదం ప్రభాకర్,వార్డు సభ్యులు లక్ష్మణ్, చిరంజీవి, రాజేష్, మల్లయ్య, లక్ష్మి, గంగు, పంచాయతీ కార్యదర్శి తిరుపతి, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు మల్లారెడ్డి, శేఖర్ గౌడ్,రమేష్, రాజారెడ్డి, ప్రమోద్, రాజేందర్ రెడ్డి , ఆదర్శ రైతు వెంకటేష్, యువకులు, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు

**సూర్య కోరుట్ల**



కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామం లో విషాద ఛాయలు అలుము కున్నాయి. ఇటీవల గల్ఫ్ దేశమైన ఖతార్లో మృతి చెందిన గ్రామానికి చెందిన బొమ్మల మధు మృతదేహం సోమవారం స్వగ్రామానికి చేరుకుంది. ఈ సంద ర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారా వు మధు భౌతికకాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు.

**- కుటుంబానికి అండగా ఉంటాం**

మధు అకాల మరణంతో పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులను జువ్వాడి కృష్ణారావు ఓదార్చారు. ప్రభుత్వం ప్రకటించిన గల్ఫ్ ఎన్ఆర్ఐ (ఎన్ ఆర్ ఐ) పాలసీ ద్వారా మృతుని కుటుంబానికి అందాల్సిన ఆర్థిక సహాయం త్వరితగతిన అందేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ మేరకు సంబంధిత ఉన్నతాధికారులతో ఆయన ఫోన్ ద్వారా మాట్లాడి, సహాయక చర్యలను వేగవంతం చేయాలని కోరారు.- యూట్యూబర్ వైష్ణవి కుటుంబానికి పరామర్శ అనంతరం, ఇటీవల మరణించిన ప్రముఖ యూట్యూబర్ వైష్ణవి కుటుంబ సభ్యులను కూడా జువ్వాడి కృష్ణారావు పరామర్శించారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, స్థానిక మాజీ ఎంపీటీసీ సభ్యుడు చేపూరి కృష్ణారెడ్డి, పడాల లచ్చన్న, గణేష్, మాజీ సర్పంచ్ గడ్డం మల్లారెడ్డి, ఇమ్మడి మహేష్, గంగ మల్లయ్య, మల్లేశం, మారంపల్లి భూమయ్య మరియు వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన బీజేపీ నేతల అరెస్ట్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు, అనేక హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నదని ఆరోపిస్తూ బీజేపీ పార్టీ పిలుపుమేరకు అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన పెద్దపెల్లి బిజెపి నాయకులను పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకుడు తంగడ రాజేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా హక్కుల కోసం పోరాటం చేస్తున్న తమను అణచివేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని బీజేపీ నాయకులు తంగడ రాజేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీలు అమలు చేయకుండా ఉద్యమాలను అణచివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు.ప్రభుత్వం వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేకపోతే పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు.అరెస్టైన వారిలో పెద్దపల్లి మున్సిపాలిటీ బీజేపీ శాఖ అధ్యక్షుడు తంగడ రాజేశ్వరరావు, పెంజర్ల రాకేష్, పోలసాని సంపత్‌రావు, వల్లే తిరుపతి, వెల్లంపల్లి శ్రీనివాసరావు, శివం, దూలం సతీష్ ఉన్నారు.

## తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా ఉమా రాణి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా జగిత్యాలకు చెందిన వేముల ఉమా రాణిని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఉమా రాణి మాట్లాడుతూ చేనేత వృత్తి పరిరక్షణకు కృషి చేస్తామన్నారు.

## నాగులపేటలో వైభవంగా నాగులమ్మ జాతర..

**- పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు**

**సూర్య కోరుట్ల**



కోరుట్ల మండలం నాగులపేట గ్రామంలో నాగులమ్మ జాతర మహోత్సవం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు బ్రహ్మన్న గారి శంకర్ శర్మ, కిషన్ శర్మలు ఘనస్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు.?అనంతరం భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని జువ్వాడి కృష్ణారావు ప్రారంభించి, భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కొంతం రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్, నాయకులు మంతెన గంగనర్సయ్య, నవీన్ రెడ్డి, స్వామి, వెంకటి, జలీ, వెంకటేష్ గౌడ్, శంకర్ గౌడ్ తదితర వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం

**- రైతు భరోసా నిధుల విడుదలపై సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు**

**సూర్య కొడిమ్యాల**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడం, రైతు భరోసా నిధులను విడుదల చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంకు కృతజ్ఞతలు తెలుపుతూ నలగొండ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాళవిక శ్రీకాంత్ యాదవ్, ఉప సర్పంచ్ గంగుల శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ చర్యలు విద్యార్థులు, రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని వారు పేర్కొన్నారు.ఇలాంటి ప్రజా ప్రయోజన కార్యక్రమాలు కొనసాగించాలని నాయకులు కోరారు.

## భగత్ సింగ్ ఆశయాలు ముందుకు తీసుకెళ్లాలి...

**- ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు మానస్ కుమార్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




భారత స్వాతంత్ర్య సమరంలో 23 ఏళ్లకే ఉరికొయ్యను ముద్దాడిన విప్లవ వీరుడు భగత్ సింగ్ ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని AIYF పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఆరెపల్లి మానస్ కుమార్ పిలుపునిచ్చారు. షాహీద్ దివస్ సందర్భంగా జిల్లా కేంద్రంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ చిత్రపటాలకు నాయకులు నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ కేవలం ఒక వ్యక్తి కాదని, మతోన్మాదం లేని సెక్యులర్ భారతదేశాన్ని ఆకాంక్షించిన ఒక గొప్ప విప్లవ శక్తి అని కొనియాడారు. దేశంలో దీచీజు+ూ చట్టాన్ని అమలు చేయాలని, విద్యా పాఠ్యాంశాల్లో భగత్ సింగ్ జీవిత చరిత్రను చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కల్లేపల్లి నవీన్, మణిదీపక్, రాజకుమార్, వివేక్, వంశీ, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపకార వేతనాలను ఫీజు రీయంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి.

## - జగిత్యాల కొత్త బస్టాండ్ చౌరస్తాలో ఏబీవీపీ విద్యార్థులు ధర్నా

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

విద్యార్థుల ఫీజు రియంబర్స్‌మెంట్, ఉపకార వేతనాలను విడుదల చేయాలని సోమవారం కొత్త బస్టాండ్ సర్కిల్ లో ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు బైఠాయించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్, ఉపకార వేతనాల విడుదలలో ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణిపై ఏబీవీపీ విద్యార్థులు చేపట్టిన ఆందోళన తీవ్ర ఉద్రిక్తలకు దారి తీసింది. జగిత్యాల పట్టణంలోని కొత్త బస్టాండ్ సర్కిల్ వద్ద ఏబీవీపీ విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. దీంతో నాలుగు వైపులా పెద్ద సంఖ్యలో



వాహనాలు నిలిచిపోవడంతో విషయం తెలుసుకున్న జగిత్యాల పట్టణ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విద్యార్థులను అదుపులోకి తీసుకున్నారు. అయితే విద్యార్థులు కొద్దిసేపు ఆందోళన విరమించకపోవడంతో నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులను పోలీసులు పట్టుకుని తమ వాహనాలలో పోలీస్ స్టేషన్ కు తరలించారు. దీంతో కొత్త బస్టాండ్ సర్కిల్ వద్ద కొద్దిసేపు అలలు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. అనంతరం ఏబీవీపీ విద్యార్థులు మాట్లాడుతూ ప్రభుత్వం ఉపకార వేతనాలను, ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేయక పోవడంతో ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని వాపోయారు. వెంటనే బకాయిలను విడుదల చేయాలని ఏబీవీపీ విద్యార్థులు డిమాండ్ చేశారు. ఈ నిరసనలో పెద్ద సంఖ్యలో ఏబీవీపీ విద్యార్థి సంఘాల నాయకులతో పాటు కళాశాలకు చెందిన విద్యార్థినిలు పాల్గొన్నారు.

# 'ప్రజావాణి' దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

## - జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 233 మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని అధికారులకు బదిలీ చేశారు. త్వరితగతిన దరఖాస్తులు పరిష్కరించాలని, పెండింగ్ లో ఉంచవద్దని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు.



# కొండాపూర్‌లో భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు

**సూర్య మేడిపల్లి**

మండలంలోని కొండాపూర్ గ్రామంలో సోమవారం రోజు భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు ల95 వ వర్ధంతిని సిపిఐ పార్టీ, గ్రామ వికాస ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భగత్ సింగ్, సుక్కు దేవ్, రాజ్‌గురుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా గ్రామ వికాస ఐక్యవేదిక నాయకులు పిట్టల నారాయణ మాట్లాడుతూ 1931 మార్చి23 న లాహోర్ జైలులో ఉరి తీయబడిన భరతమాత ముద్దుబిడ్డలు భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురులు బ్రిటిష్ సామ్రాజ్య వాదులకు వ్యతిరేకంగా పోరాడి భరతమాత దాస్య శృంకలానను విముక్తి కలిగించి ఉరికంబాన్ని ముద్దాడిన వీర యోధులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సిపిఐ పార్టీ కార్యదర్శి చెరుకూరి రాజేశం, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎద్దండి భూమయ్య, మేడిపల్లి మండల కార్యదర్శి ములుగురి హనుమంతు, ఫార్వర్డ్ బ్లాక్ కార్యదర్శి యదులాపురం దుబ్బరాజం, కార్యకర్తలు ఎదులాపురం గంగారాజం, డప్పు ప్రేమ్ కుమార్, బొల్లె రాజం, చిట్యాల లక్ష్మణ్, బట్టు రాజయ్య, అదిలాపురం శ్రీనివాస్, బాపురపు గంగారాజం, దాసరి జగన్, పారకొండ గంగాధర్, ఎద్దండి అనిల్ కుమార్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అమరవీరులకు ఘన నివాళి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

షాహీద్ దివస్ (అమరవీరుల దినోత్సవం) పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల చిత్రపటాలకు విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఏఐఎస్ఎఫ్ (AISF), ఏఐవైఎఫ్ (AIYF) ఇతర ప్రజా సంఘాల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లెనిన్ మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల జీవితాలు దేశ యువతకు ఎల్లప్పుడూ ఆదర్శనీయమని పేర్కొన్నారు. వారి పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకుని, సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై గళమెత్తాలని పిలుపునిచ్చారు. దేశంలో కొనసాగుతున్న పెట్టుబడిదారీ దోపిడీకి వ్యతిరేకంగా నేటి యువత పోరాడాలని, అమరవీరుల ఆశయాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సాయి ఆజాద్, నాయకులు అభిరామ్, సురేష్, ప్రణీత్, శివకుమార్ పాల్గొన్నారు. అలాగే మరో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మానస్ కుమార్, నాయకులు కళ్లెపెల్లి నవీన్, బొంకురి సురేందర్, సన్నీ, విరసం నాయకులు బాలసాని రాజయ్య, రచయిత మంద భాస్కర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.



# ఆసమ్మతి దిద్దుబాటుకు చర్యలు

## - నాయకులతో ఎమ్మెల్యే సమావేశం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దుందుడుకు చర్యలు, వ్యవహార శైలితో ఇబ్బంది పడుతున్నామని బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే పై ఆసమ్మతి ప్రకటించడంతో అధిష్టానం దిద్దుబాటు చర్యలకు పూనుకుంది. అధిష్టానం సూచనల మేరకు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అందుబాటులో ఉన్న హుజురాబాద్ నియోజకవర్గంకు చెందిన అందుబాటులో ఉన్న పలువురు నాయకులను ఆదివారం రాత్రి పిలిపించుకుని మాట్లాడినట్లు తెలిసింది. పార్టీ అభివృద్ధి కోసం అందరం కలిసికట్టుగా పనిచేద్దామని, ఎలాంటి భేదాభిప్రాయాలు ఉన్నా పరస్పరం పంచుకొని ముందుకు వెళ్దామని వారితో అన్నట్లు తెలిసింది. ఎవరిని చిన్న చూపు చూడలేదని, ఎవరైనా అపార్థం చేసుకుంటే వారికి సరిదిద్దుకొందామని, వివిధ కారణాల వల్ల మాట్లాడలేకపోయననే తప్ప మరే కారణం కాదని వారికి వివరించినట్లు తెలిసింది. వీలైనసార్లు నియోజకవర్గంలో పర్యటన చేస్తానని, నాయకులందరికి అందుబాటులో ఉండడం జరుగుతుందని చెప్పినట్లు తెలిసింది. అసెంబ్లీ సమావేశాలు ఉన్నందున మళ్లీ రెండు, మూడు రోజుల్లో వచ్చి మిగతా నాయకులను కలిసి మాట్లాడడం జరుగుతుందని చెప్పినట్లు తెలిసింది. మాజీ మంత్రి హరీష్ రావు సైతం కొంత మంది నాయకులకు ఫోన్ చేసి మాట్లాడినట్లు తెలిసింది. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాత అందరితో కలిసి మాట్లాడతామని అన్నట్లు గులాబీ తమ్ముళ్లు అంటున్నారు. ఏది ఏమైనా ఆగ్రహంతో ఉన్న గులాబీ తమ్ముళ్లతో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, ఇతర నాయకులు మాట్లాడడంతో కొంత చల్లబడ్డట్లు తెలిసింది.

# మంత్రి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం.

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో కమాన్ పూర్ గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం అని సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ ఉపసర్పంచ్ రఫిక్ సోహెల్ అన్నారు. సోమవారం కమాన్ పూర్ మండల కేంద్రంలో పది లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న రోడ్డుకు టెంకాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి ప్రదాత మంత్రి శ్రీధర్ బాబు అని ఆయన సహకారంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. గత పది సంవత్సరాలుగా పెంచికలపేట ఎఫ్సిఐ రోడ్డు గుంతల మయంగా మారిందని ప్రస్తుతం ఆ రోడ్డు పూర్తిస్థాయిలో 13 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణ దశలో ఉందని పేర్కొన్నారు. అలాగే కమాన్ పూర్ గ్రామంలోని సమస్యలను గుర్తించి మంత్రి దృష్టికి తీసుకువెళ్లి నిధులు తీసుకువస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సోహైల్ , సిద్ధి పల్లె సర్పంచ్ బంగారు కల్యాణి- మహేష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఇనుగంటి భాస్కర్ రావు, వార్డు మెంబర్లు సాయిరాం, మెరుగు కుమార్, మెడగొని సతమ్మ- శ్రీనివాస్, కమగోని మౌనిక- అనిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు , ఏఎంసి డైరెక్టర్ రఫీక్, పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, మల్యాల మహేష్ గౌడ్, చట్ల గట్టయ్య, గెల్లి లింగయ్య గర్రెపల్లి వెంకన్న,చాట్ల రాజమల్లు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది తో పాటు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.



# పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు.

## - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ - గ్రీవెన్స్ డే ఫిర్యాదుల పరిశీలన.

**సూర్య జగిత్యాల**



ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 12 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

# త్రాగునీరు కలుషితం కాకుండా చర్యలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రాంనగర్ లో సోమవారం ప్రజా పాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఎంపీవో మూల సమ్మిరెడ్డి, సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావులు పర్యటించారు. రాంనగర్ వాటర్ ట్యాంక్ వద్ద పారిశుధ్య పనుల్లో భాగంగా వర్షపు నీరు నిల్వ ఉండకుండా ఉండేందుకు వాల్వ్ ల చుట్టూ ఛాంబర్లు కట్టించడం జరిగింది. త్రాగునీరు కలుషితం కాకుండా ఉండేందుకు ఈ చర్యలు చేపట్టారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలను పరిశీలించారు. పారిశుద్ధ్య పనులను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ గంగుల సంతోష్ వార్డు సభ్యులు అల్లి రమేష్, బత్తిని ప్రశాంత్,పున్నం.మని తేజ, ప్రధానోపాధ్యాయురాలు మారపల్లి ఈశ్వరి, పంప్ ఆపరేటర్ కొండా శంకర్ తదితరులు పాల్గొన్నారు

# పైడిమడుగు పాక్స్ సంఘానికి జిల్లా కలెక్టర్ అభినందనలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జాతీయ స్థాయిలో మూడో స్థానంలో ఉత్తమ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గా అవార్డు పొందిన జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం పైడిమడుగు సహకార సంఘాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సోమవారం నాడు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ పైడిమడుగు పాక్స్ సంఘం ఆధ్వర్యంలో రైతులకు మరిన్ని సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్, పైడిమడుగు సంఘం పర్సన్ ఇన్ ఛార్జ్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ అసద్, కార్యదర్శి రాజేందర్, శ్యామ్ సుందర్, అనిల్ రెడ్డి పాల్గొన్నారు.



# కలలకు జీవం పోస్తున్న కళాకారులు

**సూర్యచందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక గచ్చు భావి ఆవరణలో చందుర్తి సాధు సజ్జన మండలి వారు సోమవారం రోజున ప్రదర్శించిన విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నాటక ప్రదర్శనను చూపర్లను ఎంతగానో ఆకట్టుకుంది 1975 వ సంవత్సరంలో గ్రామానికి చెందిన రాజూరి విట్టలయ్య చారి నాటక ప్రదర్శనను ప్రారంభించి ఎంతోమంది కళాకారులను నాటక ప్రదర్శనలో ముక్తులను చేసిన చేయగా రాజూరి జనార్ధన చారి ఆధ్వర్యంలో 2 1/2 దశాబ్దాల కాలం పాటు నాటక ప్రదర్శన జరిగింది గత నాలుగు సంవత్సరాల నుండి దేవుడు మల్లేశం మేడిశెట్టి రాజు షిరిడి మల్లేశం సర్పంచ్ పులి సత్యం ఆధ్వర్యంలో ఈ నాటక ప్రదర్శన ఘనంగా నిర్వహించబడుతుంది ప్రతి సంవత్సరం ఉగాది తర్వాత ఐదవ రోజు నాటక ప్రదర్శన చేస్తూ వస్తున్నారు కాగా సోమవారం రోజున



జరిగిన నాటక ప్రదర్శన చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది కళాకారులు వివిధ కళరంగాలలో కళలను ప్రదర్శిస్తూ కళలకు జీవం పోస్తున్నారు. భూదేవి ప్రవేశంతో ప్రారంభమైన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నాటక ప్రదర్శన బ్రహ్మంగారి సమాధితో ముగుస్తుంది భూదేవి భూలోక భారముతో బాధపడుతూ ఇంద్రుని త్రిమూర్తులను కలిసి వేడుకొనగా వివిధ అవతారాలలో భూలోకంలో అవతరించి బ్రహ్మంగారి కాలజ్ఞానంతో ప్రజలలో చైతన్యం తెచ్చారని ఈ నాటక ప్రదర్శన సారాంశం ఈ నాటక ప్రదర్శనలో బ్రహ్మంగారి గోవిందమ్మల పెళ్లి ఒక ముఖ్యమైన ఘట్టంగా వర్ణిస్తూ ప్రజలు నాటక ప్రదర్శనలో కానుకలు సమర్పించుకుంటారు. రాత్రి 8 గంటలకు ప్రారంభమైన నాటక ప్రదర్శన మరుసటి రోజు తెల్లవారి జామున 6 గంటలకు ముగుస్తుందని కళాకారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ క్రాంతి కుమార్ వార్డు సభ్యులు, మాజీ ఎంపీపీ తిప్పని శ్రీనివాస్ చిలుక పెంటయ్య సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు నాయకులు గొట్టే ప్రభాకర్ మార్త సత్తయ్య సిరికొండ శ్రీనివాస్ లింగాల మల్లయ్య చిలుక భూమేషం, రామచంద్రం మర్రి కృష్ణ మండలంలోని వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు నాయకులు కళాకారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## గంగాధర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైకిల్ల పంపిణీ

**సూర్య గంగాధర**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గంగాధరలో డబ్ల్యూ డి డబ్ల్యూ ఎస్ సంస్థ సహకారంతో విద్యార్థినిలకు సైకిల్ల పంపిణీ చేసినట్లు ఉమెన్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ సంస్థ సెక్రటరీ జమున తెలిపారు. ఈ సంస్థ 14 మంది నిరుపేద విద్యార్థినిలకు సైకిల్ ఇవ్వడం జరిగినట్లు పేర్కొన్నారు. ఇంతకు పూర్వం కూడా అనేక సందర్భాలలో కుట్టుమిషన్లు, స్పోర్ట్స్ మెటీరియల్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.అనితా కుమారి మాట్లాడుతూ అనేక సందర్భాలలో పాఠశాలకు సహాయ సహకారాలు అందజేశారని బాలిక విద్యను ప్రోత్సహిస్తున్నారని బాలికల నమోదుకు తోడ్పడుతున్నారని తెలిపారు. సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ఆడపిల్లలు అన్ని రంగాలలో ఎదగాలని ఆత్మస్థైర్యంతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు. ఆడపిల్లలు ఉన్నత ఆశయాలను ఏర్పరచుకొని వాటికి అనుగుణంగా కష్టపడాలని వాటికి సంబంధించిన ఏ సహాయమైనా కూడా మా సొసైటీ తరఫున అందజేస్తామని, వారి అభివృద్ధి మా లక్ష్యం అని తెలిపారు.సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ కొమురోజు కృష్ణ మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో ధైర్యంగా ముందుండి విజయం సాధించాలని ఆకాంక్షించారు.పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ బాబు శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాలకు సహాయపడుతున్న జమున గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆమె ఆశయాలకు అనుగుణంగా బాలికలు కష్టపడాలని విజయం సాధించాలని కోరారు. అనంతరం విద్యార్థులకు సైకిల్ల పంపిణీ జరిగింది ఈ కార్యక్రమంలో సంపత్ రెడ్డి, సుజాత, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సాయిబాబా సేవా సత్సంగ్ ఆధ్వర్యంలో కార్పొరేటర్లకు ఘన సన్మానం...

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ లోని సాయిబాబా సేవా సత్సంగ్ ఆధ్వర్యంలో సోమవారం రోజున 49వ డివిజన్ కార్పొరేటర్ ఎన్నం లక్ష్మి ప్రకాష్ , 62వ డివిజన్ కార్పొరేటర్ పెద్దపెల్లి శ్రీలేఖ జితేందర్, డివిజన్ కార్పొరేటర్ దేశ శిల్ప వేదంలను ఘనంగా సన్మానించారు.సాయిబాబా సేవా సత్సంగ్ బాధ్యులు మాట్లాడుతూ సన్మాన గ్రహీత కార్పొరేటర్లకు డివిజన్ సమస్యల పట్ల అవగాహన ఉందని , వారి ఆధ్వర్యంలో డివిజన్లో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రధాన రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలుల ఏర్పాటు, నిర్వహణ సక్రమంగా జరిగేటట్లు చూడాలన్నారు. ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం కార్పొరేటర్లు తమ వంతు కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్లు ఆకారపు భాస్కర్ రెడ్డి, అన్నాది అజిత్ రావు, రాజేందర్ రావు, సదానందం, ఉప్పుల అంజనీ ప్రసాద్, జక్కుల ప్రకాష్, నరోత్తం రెడ్డి, గాడగొని రమేష్ గౌడ్, బండారి శ్రీనివాస్, కొంగల రాజిరెడ్డి, నర్సింహా రెడ్డి, గాయత్రి, తిరుమల తదితరులు పాల్గొన్నారు.



## షాహిద్ భగత్ సింగ్ ఆశయం కోసం పని చేస్తాం

**సూర్య, సెంటినరీ కాలనీ**

షాహిద్ భగత్ సింగ్ ఆశయం కోసం పనిచేస్తామని ఆర్జీ-3 బ్రాంచ్ కార్యదర్శి దొమ్మటి కొమురయ్య అన్నారు. భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఆర్జీ-3 డివిజన్ సిఐటియు ఆధ్వర్యంలో వారికి సిఐటియు నాయకులు నివాళులు అర్పిస్తూ,నినాదాలు చేస్తూ సిఐటియు ఆఫీస్ నుంచి మార్కెట్ సెంటర్ వరకు ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి దొమ్మటి కొమురయ్య మాట్లాడుతూస్వాతంత్ర పోరాటంలో ఎంతో స్ఫూర్తితో పోరాడి 23 సంవత్సరాల వయస్సులో ఉరి కంబాన్ని ముద్దాడిన వ్యక్తి , మతోన్మాదాన్ని వ్యతిరేకించి, ఆరోజే సోషలిజానికై పరితపించి, సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించారన్నారు. తన సహచరులు రాజు గురు, సుక్ దేవ్ లు కూడా దేశభక్తితో బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి దేశం కోసం 23 సంవత్సరాల యుక్తవయస్సులో అమరుల య్యారన్నారు. మన దేశ పాలకులు అమెరికా సామ్రాజ్య వాదానికి సాగిలపడటం, దేశ ప్రజలను బానిసత్వం లోకి తీసుకెళ్లి కట్టుబానిసలుగా చేసే విధంగా వ్యవహరించే ఆర్ఎస్ఎస్,బీజేపీ విధానాలను తిప్పికొట్టి సంఘటిత పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏం.వెంకటేశ్వర్లు, హమీద్ పాషా, ఏం.ప్రభాకర్, ఏ.మహేష్, కె.సత్తయ్య, ఐ.శ్రీనివాస్, డి.రవికుమార్, బి.రాయమల్లు,హబీబ్ పాషా, పి.మల్లికార్జున్, ప్రవీణ్, కార్తీక్, రాజనర్సు, మల్లయ్య పాల్గొన్నారు.

## ఘనంగా అమరవీరుల దినోత్సవం

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండల కేంద్రంలో (షహీద్ దివస్ )అమరవీరుల దినోత్సవం సందర్భంగా దేశ స్వాతంత్ర్య సమరయోధులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లకు భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ మాట్లాడుతూ... దేశం కోసం ప్రాణాలను సైతం అర్పించిన అమర వీరుల త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. యువత కులం, మతం, వ్యక్తి కంటే దేశాన్ని ప్రథమంగా భావించాలని సూచించారు. సినీ నటులు, క్రీడాకారులపై అతివ్యామోహం విడిచి సమాజం, దేశ అభివృద్ధి దిశగా ఆలోచించాలని పిలుపునిచ్చారు. భరతమాత బిడ్డలం... భగత్ సింగ్ తమ్ములం...అనే నినాదంతో దేశభక్తిని పెంపొందించుకోవాలని కోరారు. అమర వీరుల ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు గొట్టే రామచంద్రం, మండల ప్రధాన కార్యదర్శి సురేష్ గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి వెలిశాల రవీందర్, మాజీ సర్పంచ్జవ్వాజి తిరుపతి గౌడ్,రాష్ట్ర నాయకులు పరుషోత్తం రావు, మోతుకు మోహన్, చింతల పర్శరాములు, గోపు పర్శరాములు, చోటాపెల్లి వెంకటేష్, శశిధర్, దూర్ల శంకర్, చల్ల జితేందర్ రెడ్డి, లంబ వేణు తదితరులు పాల్గొన్నారు.





## దమ్మయ్యపేటలో త్రాగునీటి సమస్య పరిష్కారం

### - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు కృతజ్ఞతలు

**సూర్య కొడిమ్యాల**

దమ్మయ్యపేట గ్రామంలో త్రాగునీటి కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను గ్రామ ప్రతినిధులు కలిసి సమస్యను వివరించారు. దీనిపై ఎమ్మెల్యే వెంటనే స్పందించి బోర్ వేయడానికి అవసరమైన నిధులను సమకూర్చారు.ఈ సందర్భంగా దమ్మయ్యపేట సర్పంచ్ పీట్ల అనూషశేఖర్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో త్రాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు తీసుకున్న చర్యలకు వారు అభినందనలు తెలియజేశారు.

## మహిళల ఆర్థిక సాధికారతకు కుట్టు శిక్షణ..

### - ఏపీఎం సుధాకర్

**సూర్య,జూలపల్లి**



మహిళల ఆర్థిక సాధికారతకు కుట్టు శిక్షణ దోహదపడుతుందని ఏపీఎం సుధాకర్ అన్నారు. మండల కేంద్రంలోని వెలుగు దీప్తి మండల సమైక్య కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలల యూనిఫామ్స్ కుట్టుటపై శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. సోమవారం ప్రారంభమైన ఈ శిక్షణ కార్యక్రమం నాలుగు రోజుల పాటు కొనసాగనుంది. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి మహిళలు ఉత్సాహంగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏపీఎం సుధాకర్ మాట్లాడుతూ గ్రామీణ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఇలాంటి శిక్షణలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల యూనిఫామ్స్ కుట్టుట ద్వారా మహిళలకు స్థిరమైన ఆదాయం పొందే అవకాశం ఉందని మహిళల ఆర్థిక సాధికారతకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.శిక్షణ కార్యక్రమాన్ని న్యాక్ సెంటర్ ప్రతినిధులు పర్యవేక్షించగా, టి.ఓ.టి ట్రైనర్ మసూధ మహిళలకు ప్రాక్టికల్గా శిక్షణ అందించారు. కుట్టు విధానాలు, కొలతలు తీసుకునే విధానం, నాణ్యత ప్రమాణాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీసీలు ఆనంద్,అనిత పాల్గొని శిక్షణ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

## రామగిరి లో బీజేపీ నాయకుల ముందస్తు అక్రమ అరెస్ట్

**సూర్య, సెంటినరీ కాలనీ**




కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరిస్తున్న తరుణంలో తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు తెలంగాణ అసెంబ్లీ భవన్ ముట్టడికి పిలుపునివ్వగా రామగిరి మండల పోలీసులు మండల బిజెపి శ్రేణులను సోమవారం ఉదయం ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక నియంత పాలన చేస్తుందని ప్రశ్నించే గొంతుకలను ఇలా అక్రమ అరెస్టులు చేస్తూ ప్రతిపక్షాలను అనగదొక్కే ప్రయత్నం చేయడమేంటని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు నెరవేర్చే వరకు బీజేపీ పార్టీ ఉద్యమిస్తూనే ఉంటుందని ఇప్పటికైనా ప్రభుత్వం ఇలాంటి చర్యలు మానుకొని ఇచ్చిన హామీలు నెరవేర్చడంపై దృష్టి సాధించాలని లేనిపక్షంలో రాష్ట్రంలోని అన్ని మండలాల్లో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వం ఏర్పడి సుమారు రెండున్నర ఏండ్లు పూర్తి కావస్తున్న ఈ ప్రభుత్వం రాష్ట్రంలో ఒరగబెట్టింది ఏమీ లేదని ఎక్కడేసిన గొంగడి అక్కడే ఉందని అసలు ఈ ప్రభుత్వం రాష్ట్రంలో ఏమి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందో కాంగ్రెస్ నాయకులు ఒక శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి తోట్ల రాజు, ఉపాధ్యక్షుడు నాంసాని మహేష్, పట్టణ అధ్యక్షుడు చిదురాల శివ, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు మైదం సందీప్, కార్యదర్శి కొత్త కమలాకర్ ఉన్నారు.

# ఈదులగట్టెపల్లి గ్రామస్తులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటాం

**- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**

**- గ్రామస్తుల విన్నపానికి జిల్లా కలెక్టర్ సానుకూల స్పందన**

**సూర్య - మానకొండూర్**



ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణంలో భాగంగా ఈదులగట్టెపల్లి గ్రామస్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు.వరంగల్ నుంచి కరీంనగర్ వరకు చేపట్టిన ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణంలో భాగంగా ఈదులగట్టెపల్లి స్టేజ్ వద్ద సర్వీస్ రోడ్డు నిర్మించాలని గ్రామస్తులు ఎప్పటినుంచో విన్నవిస్తున్నారు. రోడ్డు సమస్య తీర్చాలని విజ్ఞప్తి చేసిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ నేషనల్ హైవేస్ అధికారులతో కలిసి సోమవారం సాయంత్రం మానకొండూరు మండలం ఈదులగట్టెపల్లి వద్ద ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వీస్ రోడ్డు నిర్మించే అంశంపై అధికారులను వివరాలు తెలుసుకున్నారు.సర్వీస్ రోడ్డు నిర్మించే అంశంపై సాధ్యా సాధ్యాలపై అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామస్తులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సర్వీస్ రోడ్ నిర్మించి అంశంపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. గ్రామస్తులకు మాత్రం రహదారి సమస్య తలెత్తకుండా చూడాలని సూచించారు. గ్రామస్తులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. సర్వీస్ రోడ్డు విషయంలో గ్రామస్తులు ఎలాంటి ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, ఆర్డీఓ మహేశ్వర్, గ్రామ సర్పంచ్ మీస సత్యనారాయణ, నేషనల్ హైవే అథారిటీ అధికారులు,స్థానిక అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న ఆల్ఫోర్స్ వార్షికోత్సవ వేడుకలు

**- విద్యార్థులకు ఉత్తమ విద్య**

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ స్కూల్‌లో సోమవారం రాత్రి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించగా చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... నగరాలతో పాటు పట్టణాల్లో కూడా ఉత్తమ విద్య అందించాలనే ఉద్దేశంతో పాఠశాల స్థాపించామని అన్నారు. హుజురాబాద్ బ్రాంచ్ పెట్టిన రెండవ సంవత్సరంలోనే అన్ని తరగతులు నిండేలా అడ్మిషన్స్ సాధించామని, దీనికి తల్లిదండ్రులకు తమ అల్ఫోర్స్ విద్యాసంస్థల పైన ఉన్న మంచి నమ్మకమేనని అన్నారు. తల్లిదండ్రుల నమ్మకాన్ని తగ్గట్టుగా వచ్చే సంవత్సరం విద్యార్థులకు మరింత మెరుగైన సదుపాయాలను కల్పిస్తామని, అలాగే తమ ఆల్ఫోర్స్ విద్యార్థులు ఎక్కడ చదివినా మంచి మార్కులు సాధించి ఐఐటి, ఎన్ఐటిలు సాధిస్తున్నారని అన్నారు. ఆనంతరం హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని మాట్లాడుతూ... తను కూడా ఒకప్పుడు ఆల్ఫోర్స్ విద్యార్థిని అని,తను చదువుకున్న విద్య సంస్థకు ముఖ్య అతిథిగా రావడం తనకు గర్వకారణంగా ఉందని, విద్యార్థులు మరింత కష్టపడి చదివినప్పుడే మంచి మార్కులు సాధించి గొప్ప గొప్ప విజయాలు సాధిస్తారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాల అకాడమిక్, క్రీడా సాంస్కృతిక రంగాల్లో సాధించిన విజయాలను ఏఐ ప్రెజెంటేషన్ ద్వారా తల్లిదండ్రులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో వాగేశ్వరి జోరు...

**- ప్రతిష్టాత్మక “NBA” అక్రిడిటేషన్ కైవసం**

**సూర్య, తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలంలోని రామకృష్ణ కాలనీలో గల వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రతిష్టాత్మకమైన NBA (నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్) గుర్తింపును దక్కించుకుంది.ఈ మేరకు కళాశాల జనరల్ సెక్రటరీ డాక్టర్ జి. శ్రీనివాస్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో వివరాలను వెల్లడించారు. గత జనవరి 9, 10, 11 తేదీల్లో NBA నిపుణుల కమిటీ కళాశాలలో నిర్వహించిన క్షేత్రస్థాయి తనిఖీలు, నాణ్యతా ప్రమాణాల ఆధారంగా ఈ గుర్తింపు లభించిందని ఆయన తెలిపారు. ముఖ్యంగా బీటెక్ CSE, ECE, EEE విభాగాలకు 2026 నుండి 2028 వరకు (మూడేళ్ల పాటు) ఈ గుర్తింపు వర్తిస్తుందని పేర్కొన్నారు.ఈ విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులతో కలిసి ఆయన కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సహకరించిన అధ్యాపక బృందానికి, విద్యార్థులకు, తల్లిదండ్రులకు మరియు విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన కంపెనీలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల జైంట్ సెక్రటరీ డాక్టర్ డి శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు విశ్వనాధ్, వినోద్, సిహెచ్ ప్రకాష్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

### మాజీ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు ఇప్పించాలంటూ కలెక్టర్‌కు వినతి

**సూర్య గంగాధర**

2019-2024 మధ్యన గెలిచిన సర్పంచ్ల పెండింగ్ బిల్లును తక్షణమే ఇప్పించాలని కరీంనగర్ కలెక్టర్‌కు వినతిపత్రం ఇచిన్నట్లు తెలిపారు. 2023-24,2024-25 సంవత్సరంల 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల కాగా ఆ నిధులను గ్రామపంచాయతీ ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. అట్టినిధులను తాజా మాజీ సర్పంచులకు పెండింగ్ బిల్లులు ఇవ్వాలని కలెక్టర్‌ని కలిసి వినతిపత్రం ఇచ్చి మా బాధను చెప్పుకోగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## ఉగాది పురస్కారం అందుకున్న మాజీ సర్పంచ్‌కి సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



హైదరాబాద్‌లో పద్మశాలి చేనేత రాష్ట్ర ఐక్యవేదిక ఆధ్వర్యంలో, పద్మశాలి సేవా సంఘం నిర్వహించిన ఉగాది పురస్కారాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమాన్‌పూర్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, సిద్దిపల్లె మాజీ సర్పంచ్, పద్మశాలి మంథని నియోజకవర్గ నాయకుడు తాటికొండ శంకర్ కి “ఉగాది పురస్కారం” ప్రదానం చేశారు. చేనేత రంగంలో ఆయన చేసిన సేవలు, సామాజిక కార్యక్రమాల్లో చూపిన చురుకుదనం దృష్ట్యా ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పురస్కారం అందుకున్న తాటికొండ శంకర్‌ని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఆయన భవిష్యత్తులో మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ తనపై చూపిన గౌరవానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, సమాజ సేవకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని తెలిపారు.

## శ్రీ ఆదివరాహ స్వామి దేవాలయంలో టెండర్లకు ఆహ్వానం

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండల కేంద్రంలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆదివరాహ స్వామి క్షేత్రంలో పలు వాటికి టెండర్లను ఆహ్వానించినట్లు ఆలయ ఈవో కోసన కాంతారెడ్డి తెలిపారు. ఇందులో కిరాణా సామాగ్రి సరఫరా చేయుట కు మరియు కూరగాయల సరఫరా, పెరుగు సరఫరా కొరకు టెండర్లు ఆహ్వానించినట్లు తెలిపారు. కిరాణా సామాగ్రి సరఫరా కొరకు ఈ నెల 25న కొటేషన్స్ ఉదయం 11 గంటలకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. టెండర్ షెడ్యూల్ ఖరీదు 1500 రూపాయలు డిపాజిట్ 50 వేల రూపాయలు, కూరగాయల సరఫరాకు టెండర్కు 500 డిపాజిట్ పది వేల రూపాయలు, పెరుగు సరఫరాకు షెడ్యూల్ 500 రూపాయలు పదివేల రూపాయలు డిపాజిట్ ఉంటుందని పేర్కొన్నారు. ఇట్టి టెండర్ కొటేషన్స్ ఈనెల 25న ఉదయం 10 10:40 నిమిషాలకు కార్యనిర్వహణ అధికారి సమక్షంలో బాక్సులో వేయవలెనని కోరారు. ఉదయం 11 గంటలకు టెండర్ నిర్వహించబడును. ఆసక్తి కలవారు ఆలయ ఈవోకు సంప్రదించాలని కోరారు.

## వాగులో మునిగి వ్యక్తి మృతి

**- ఫిట్స్ కారణమా?**

**సూర్య కోరుట్ల**

మండలంలోని చిన్న మెట్పల్లి గ్రామానికి చెందిన చిట్టి కొమురయ్య (55) అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన కలకలం రేపింది. వివరాల ప్రకారం, కొమురయ్య ఈ నెల 22న ఉదయం సుమారు 9 గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. రాత్రి అయినా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు.తన తల్లి ఇంటికి వెళ్లి ఉండవచ్చని భావించిన కుటుంబ సభ్యులు అక్కడ వెతికినా ఆచూకీ లభించలేదు. అనంతరం ఈరోజు ఉదయం సుమారు ఆరు గంటలకు అతని తల్లి నివసించే పాత ఇంటి వెనుక ఉన్న వాగులో నీటిలో బోర్లపడి తేలియాడుతూ ఉండగా భార్య, అన్న వెంకటస్వామి గుర్తించారు.మృతుడు గత 20 సంవత్సరాలుగా ఫిట్స్ (మూర్ఛ) వ్యాధితో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. స్నానం కోసం వాగులోకి వెళ్లిన సమయంలో ఆకస్మికంగా ఫిట్స్ రావడం, అలాగే ఈత రాకపోవడం వల్ల ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందినట్లు భావిస్తున్నారు.భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

**సూర్య కోరుట్ల**

కోరుట్ల పట్టణంలోని ఆనంద్ నగర్ శివారులో పేకాట స్థావరాలపై పోలీసులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఏడుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఇంకా ముగ్గురు వ్యక్తులు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అరెస్టు చేసిన వారి వద్ద నుంచి సుమారు 7,000 నగదు, 7 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి

**సూర్య మెట్పల్లి రూరల్**



మండలంలోని కొనరావుపేట మీదుగా చింతకుంటకు వెళ్లే ఆర్టీసీ బస్సులకు సౌకర్యం కల్పించాలని మెట్పల్లి డిపో మేనేజర్‌కు సర్పంచ్ మారు గంగారెడ్డి సోమవారం వినతి పత్రం అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో రోడ్డు బాగు లేనందున ఆర్టీసీ బస్సులను నిలిపివేశారని పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు గ్రామ ప్రజలకు బస్సులు లేక ఇబ్బందులకు గురవుతున్నారని ఇప్పటికైనా బస్సులను పునరుద్దించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోనరావుపేట గ్రామ సర్పంచ్ మారు గంగారెడ్డి మరియు రామారావు పల్లె సర్పంచ్ రంభక్క రాజు కూమార్ ఏనుగు సతిష్ రాజారాం ఎడ్ల గంగాధర్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# సింగరేణిలో నర్సరీ టెండర్లు వేసేది లేదు

**- తేల్చిచెప్పిన కాంట్రాక్టర్లు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి లో నర్సరీ టెండర్లు వేసేది లేదని సింగరేణి ఫారెస్ట్ కాంట్రాక్టర్లు తేల్చి చెప్పారు. ఆర్జీ-3 జీఎం కార్యాలయంలో సోమవారం ఎస్వోటు జీఎం మొలంగూరి రామ్మోహన్ ఆధ్వర్యంలో ఫారెస్ట్ రామగుండం రీజియన్ డిజిఎం బానోత్ కర్ణ నాయక్ సమక్షంలో కాంట్రాక్టర్ల సమావేశం నిర్వహించారు. నర్సరీ టెండర్లు వేయాలని అధికారులు సూచించారు. సిఎంపిఎఫ్, బోనస్, వైద్యం, ఇన్సూరెన్స్, జీవో ప్రకారం వేతనాలు అందించాలని, సింగరేణి సివిల్ కాంట్రాక్టర్ల మాదిరిగా ఫారెస్ట్ కాంట్రాక్టర్ కు కూడా రిజిస్ట్రేషన్ పద్ధతి ప్రవేశపెట్టాలని, అన్ని రకాల ఫారెస్ట్ టెండర్లను సంబంధింత అనుభవంతో మాత్రమే అనుమతించాలని, ఈఎండిని సింగరేణి సివిల్ కాంట్రాక్టర్ల మాదిరిగా 2.1/2 శాతానికి కుదించాలని, నర్సరీలో ప్రవేశపెట్టనున్న సీఎంపీఎఫ్ అమలు విధానాన్ని పార్కులు మరియు గార్డెన్ల టెండర్ల మాదిరిగా అమలు చేయాలని, ప్రస్తుత మార్కెట్ రేట్లకు అనుగుణంగా ఎఫ్.ఎస్.ఆర్ మరియు హెచ్.ఎస్.ఆర్ రేట్లను పెంచాలని కాంట్రాక్టర్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆర్జీ-3 ఫారెస్ట్ ఆఫీసర్ కోన మేఘన, అకౌంట్స్ ఆఫీసర్ శ్రీహర్ష, కాంట్రాక్టర్ లు సుంకరి విజయ్, నారాయణ రెడ్డి, కాపర్తి అభిలాష్, దామ సంపత్, ఆక్రోష్, సంతోష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



# పోక్సో కేసులో నేరస్తునికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.15,000 జరిమానా విధింపు

**- ఎల్లారెడ్డి పోలీసుల కృషితో నేరస్తుడికి శిక్ష -- సాక్ష్యాలతో నిరూపిత న్యాయం**

**- చిన్నారులపై దారుణాలకు తావులేదు -- చట్టం ముందు ఎవరూ తప్పించుకోలేరు**

**- నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

అభం శుభం తెలియని చిన్నారుల జోలికొస్తే చట్టం ఊరుకోదని, కాలం గడిచినా నేరస్తులకు శిక్ష తప్పదని యెల్లారెడ్డి పోలీసులు నిరూపించారు. 2021లో సాతెల్లీ గ్రామంలో జరిగిన అఘాయిత్య కేసులో, నిందితుడికి 20 ఏళ్ల కఠిన శిక్ష పడేలా చేసి బాధితురాలికి న్యాయం అందించారు. 'పిల్లల రక్షణే మా ప్రాధాన్యత.. ఆపదలో ఉన్నవారు ధైర్యంగా పోలీసులను ఆశ్రయించండి, మేము మీకు అండగా ఉంటాం' అంటూ జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపిఎస్ గారు ప్రజల్లో భరోసా నింపారు. సాక్ష్యాధారాలతో నిందితుడిని బోనులో నిలబెట్టి 20 సంవత్సరాలు జైలుకు పరిమితమయ్యేలా చేసిన పోలీసుల కృషి, చట్టంపై సామాన్యులకు ఉన్న నమ్మకాన్ని మరింత రెట్టింపు చేసింది. వివరాల్లోకి వెళ్తే..21-03-2021 (ఆదివారం) నాడు స్కూల్‌కు సెలవు ఉండటంతో బాధిత బాలిక ఇంట్లో ఒంటరిగా



ఉన్న సమయంలో, సాతెల్లీ గ్రామానికి చెందిన చాకలి లక్ష్మణ్ (తండ్రి: సంగయ్య) బాలికను బలవంతంగా తన ఇంట్లోకి తీసుకువెళ్లి లైంగిక దాడికి ప్రయత్నించాడు. సాయంత్రం మార్కెట్ నుండి తిరిగి వచ్చిన తల్లికి బాలిక జరిగిన విషయాన్ని తెలిపింది. ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తానని నిందితుడు బెదిరించినట్లు బాలిక వెల్లడించింది. ఈ ఘటనపై బాధితురాలి తల్లి యెల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బాధితురాలు, కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంత ప్రజలను విచారించి నిందితుడు చాకలి లక్ష్మణ్, 30 సం: (తండ్రి: సంగయ్య, సాతెల్లీ (గ్రామం)ను అరెస్ట్ చేశారు. అనంతరం అన్ని రకాల సాక్ష్యాధారాలు సేకరించి పోక్సో చట్టం కింద కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. కేసు పూర్వాపరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికలను పరిశీలించిన గౌరవ జిల్లా న్యాయమూర్తి డా. వరప్రసాద్ గారు కేసు రుజువు అయిందని తేల్చి, నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 15,000 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ కేసును సమర్థంగా విచారణ చేసిన అప్పటి ఎస్‌హెచ్‌ఓ ఇస్మాయిల్, ఏఎస్ఐ, డీఎస్పీ కె. శశాంక్ రెడ్డి, పోలీసు తరఫున వాదనలు వినిపించిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ కె. శేషు, కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టిన ప్రస్తుత ఎస్‌హెచ్‌ఓ బి. మహేష్ గారు, సీఐ డి. రాజా రెడ్డి, డీఎస్పీ ఎస్. శ్రీనివాస్ రావు, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్ఐ రామేశ్వర్ రెడ్డి, కోర్టు కానిస్టేబుల్ జి. సాయిలు ని జిల్లా ఎస్పీ గారు అభినందించారు.

# ఎస్సెస్సీ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

**- నిబంధనల అమలుపై నిశిత పరిశీలన - కాపీయింగ్‌కు ఆస్కారం ఉండకూడదని ఆదేశం**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

పదవ తరగతి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కేంద్రంలోని మానిక్ భవన్ పాఠశాలతో పాటు నలంద హైస్కూల్ ఎగ్జామ్ సెంటర్లను సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు, సిబ్బంది హాజరు గురించి ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగానే నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా అని ఆరా తీశారు. తప్పనిసరిగా సి.సి కెమెరా రికార్డింగ్ నడుమ ప్రశ్న పత్రాల బండిల్ సీళ్లు తెరవాలని సూచించారు. ఈ మేరకు నిబంధనలు



పాటించారా లేదా అని సి.సి ఫుటేజీల పరిశీలన ద్వారా నిర్ధారణ చేసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ఆరోగ్య కార్యకర్త అందు బాటులో ఉన్నారా లేదా అని గమనించారు. ఎగ్జామ్ హాల్లోకి సిబ్బంది ఎవరైనా సెల్ ఫోన్లతో వచ్చారా అని కలెక్టర్ నిశిత పరిశీలన చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని సూచించారు. ఎక్కడ కూడా కాపీయింగ్ కు ఆస్కారం ఉండకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, కాపీయింగ్ కు ఆస్కారం కల్పిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్షలు ముగిసేంత వరకు అప్రమత్తతతో పకడ్బందీగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రశ్న పత్రాలను తప్పని సరిగా తగిన పోలీసు బందోబస్తు మధ్య కేంద్రాలకు తరలించాలని, ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు జె.శంకర్, టి.శ్రీనివాస్ ఉన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు

**- జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు**

**- జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడం మరియు ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించడమే ప్రధాన లక్ష్యంగా జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను ముమ్మరంగా నిర్వహిస్తోంది. జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో చేపట్టిన తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పెద్ద సంఖ్యలో వాహనదారులు పట్టుబడ్డారు. వీరిలో 105 మందిని ఈ రోజు పోలీసులు కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం వారికి జరిమానాలు జైలు శిక్షలు విధించింది. 05 మందికి రెండు రోజుల జైలు శిక్ష, 9 మందికి ఒక రోజు జైలు శిక్ష విధించగా, మిగిలిన వారికి కలిపి మొత్తం రూ. 1,27,500 జరిమానా విధించడం జరిగింది. మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాల పట్ల ప్రజల్లో అవగాహన పెంచడానికి ఇటువంటి బాధ్యతారాహిత్యపు పనులను అరికట్టడానికి పోలీస్ శాఖ ఈ కఠిన చర్యలు చేపడుతోందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర మాట్లాడుతూ .. మద్యం సేవించి వాహనం నడపడం కేవలం చట్టవిరుద్ధమే కాకుండా, తోటి ప్రయాణికుల పాదచారుల ప్రాణాలను సైతం ప్రమాదంలో పెట్టడమేనని తీవ్రంగా హెచ్చరించారు. క్షణికానందం కోసం మద్యం మత్తులో వాహనాలు నడిపి, నిండు జీవితాలను రోడ్డు ప్రమాదాల పాలు చేసుకోవద్దని ఆయన వాహనదారులకు సూచించారు. ఒక వ్యక్తి చేసే ఈ చిన్న పొరపాటు వల్ల ఎన్నో కుటుంబాలు తమ పెద్ద దిక్కును కోల్పోయి వీధిన పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధ్యతాయుతమైన ప్రయాణమే మీ కుటుంబ భవిష్యత్తుకు అసలైన భరోసా అని, ప్రజలందరూ పోలీసులకు సహకరించి రోడ్డు రవాణా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.



## మేరా యువభారత్ ఆధ్వర్యంలో షహిద్ దివస్

**సూర్య నసురుల్లాబాద్**

మేరా యువభారత్ ఆధ్వ ర్యంలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో షహీద్ దివస్ సందర్భంగా నిర్వహించిన పాదయాత్ర ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని నసురుల్లాబాద్ ఎస్సై రాఘవేంద్ర, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రాణుతి, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు సునీల్ రాథోడ్ సంయుక్తంగా ప్రారంభించారు. విద్యార్థులు నర్సింగ్ కళాశాల నుంచి దేశాయిపేట చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహిస్తూ దేశభక్తి నినాదాలతో ముందుకు సాగారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రణతి మాట్లాడు తూ భారత స్వాతంత్ర్య పోరాటాన్ని ఉద్ధృతం చేయడంలో భగత్ సింగ్, సుఖదేవ్, రాజ్ గురు వంటి వీరుల పాత్ర అపారమని, వారి త్యాగస్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్ఎస్ఎన్ఆర్‌కే కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గంగాధర్ మాట్లాడుతూ 1931 మార్చి 23న భగత్ సింగ్, సుఖదేవ్, రాజ్ గురు చిరునవ్వుతో ఉరిశిక్షను స్వీకరించి దేశానికి స్వేచ్ఛ వాయువును అందిం చారని, వారి త్యాగాన్ని దేశం ఎప్పటికీ మర్చిపోదన్నారు. జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు సునీల్ రాథోడ్ మాట్లాడుతూ అన్యాయం పెరిగినప్పుడు ప్రజా పోరాటం అనివార్యమవుతుందని, స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని తెలిపారు. కార్యక్రమంలో బాన్సువాడ ఎస్సై తాజుద్దీన్, కృష్ణ, నర్సింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ లీలావతి, స్వర్ణ లత, శాంతి, జయసుధ తదితరులు పాల్గొన్నారు.



## మండల స్థాయి రీడింగ్ ఛాంపియన్ పోటీల్లో రొంపికుంట విద్యార్థుల ప్రతిభ

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్‌పూర్ మండలంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి రీడింగ్ ఛాంపియన్ పోటీల్లో రొంపికుంట ఎంపిపిఎస్ పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ పోటీలలో ఆ పాఠశాల నుంచి పాల్గొన్న హర్షిణి, మెహెరా, ఆదర్శ్ అనే ముగ్గురు విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావడం విశేషం. ఈ సందర్భంగా పాఠశాల హెడ్‌మాస్టర్ వేగోళం సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ తమ పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక కావడం గర్వకారణమని అన్నారు. విద్యార్థుల కృషి, పట్టుదల ఫలితంగా ఈ విజయాన్ని సాధించారని పేర్కొన్నారు. అలాగే ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులు నవత, సంతోష్ కుమార్, వనితలను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో జిల్లా స్థాయిలో కూడా విద్యార్థులు ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు.

## కమాన్ పూర్ మాన్ పూర్ క్రికెట్ ప్రీమియం లీగ్ ను విజయవంతం చేయండి

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండల కేంద్రంలోని పోచమ్మ కుంట మైదానంలో "మంథని నియోజకవర్గ స్థాయిలో " త్వరలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న " కమాన్ పూర్ క్రికెట్ ప్రీమియం లీగ్" ను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ క్రికెట్ ప్రీమియం లీగ్ లో ఆడాలనుకునే క్రీడాకారులు రూ. 150/- లతో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఐపీఎల్ మాదిరిగా క్రీడాకారులకు వేలం నిర్వహించడం జరుగుతుందని, క్రీడాకారులకు రూ. 150/- ల నుండి వేలం ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రికెట్ ప్రీమియం లీగ్ టోర్నమెంట్ లో షీల్డ్ లతో పాటు విజేత జట్టుకు రూ. 50 వేలు, రన్నర్ జట్టుకు రూ. 25 వేలు ప్రైజ్ మని అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రికెట్ ప్రీమియం లీగ్ టోర్నమెంటులో ఆసక్తి కలిగిన క్రీడాకారులు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ఈ నెల 28వ తేదీ చివరి గడువుగా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. త్వరలోనే కమాన్ పూర్ క్రికెట్ ప్రీమియం లీగ్ టోర్నమెంట్ కు సంబంధించిన విధి విధానాలను ప్రకటిస్తామని నిర్వాహకులు వెల్లడించారు. పూర్తి వివరాలకు.. 9603171796, 77021 15889, 9849872891 సెల్ నెంబర్లకు సంప్రదించాలని కోరారు

## ఉచిత డ్రోన్ టెక్నాలజీ శిక్షణను సద్వినియోగం చేసుకోండి

**- జీఎంలు సుంకర, కొలిపాక**

**సూర్య, సెంటినరీ కాలనీ**





ఉచిత డ్రోన్ టెక్నాలజీ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు అన్నారు. పదవ తరగతి, ఆపై చదువు చదివిన సింగరేణి ఉద్యోగుల పిల్లలు, పరిసర గ్రామాల నిరుద్యోగ యువతి, యువకులకు ఉచితంగా డ్రోన్ టెక్నాలజీ శిక్షణ ఇవ్వబడునని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు సోమవారం ప్రకటన ద్వారా తెలిపారు. సింగరేణి రామగుండం-3 ఽ అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల సింగరేణి ఉద్యోగుల పిల్లలు, ప్రభావిత ప్రాంతాల, పరిసర గ్రామాల నిరుద్యోగ యువతి, యువకులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి గల అభ్యర్థులు స్థానిక వృత్తి శిక్షణ కేంద్రం (జి.వి.టి.సి.) కార్యాలయంలో ఈ నెల 3వ తేదీ లోపు స్వయంగా హాజరై దరఖాస్తులు అందజేయాలని అన్నారు. నిరుద్యోగ యువతీ, యువకులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.